# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనశ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 306, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -10 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## అమెరికాలో హిందూ దేవాలయంపై దాడి



- బాప్స్ స్వామినారాయణ్ టెంపుల్‌పై గ్రాఫిటీ రాతలు
- ఎఫ్‌బిఐ విచారణకు హిందూ అమెరికన్ ఫౌండేషన్ డిమాండ్
- నీచమైన చర్యగా అభివర్ణించిన భారత్

## ఏప్రిల్ 11న ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



నేడు ఒంటిమిట్ట క్షేత్రంలో పర్యటించిన బీఆర్ నాయుడు

త్వరలో శ్రీరామ నవమి... కల్యాణోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

ఆలయ ప్రాంగణంలోని కల్యాణ

## పాకిస్థాన్ కు వెళ్లొద్దు.. అమెరికా ట్రావెల్ అడ్వైజరీ

ఉగ్రదాడులు జరిగే ముప్పు ఉందని తన పౌరులకు హెచ్చరిక

ముఖ్యంగా బలూచిస్థాన్, ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రాంతాలకు అస్సలు వెళ్లొద్దని వార్నింగ్

ఆయా ప్రావిన్స్ లలో సడెన్ గా ఉగ్ర దాడులు జరగొచ్చని వెల్లడి



# అమరావతిలో కీలక అడుగులు

### అమరావతి కేంద్రంగా ప్రభుత్వం కీలక నిర్ణయం - ఇక నుంచి..!!

- గతంలో నిలిచి పోయిన నిర్మాణాలను తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు
- ఆర్థికంగ గా నిధుల సమీకరణతో సిద్ధమైన ప్రభుత్వం నిర్మాణాల వేగం పెంచాలని డిసైడ్
- తాజాగా అమరావతిలో 90 పనులు చేయాలని నిర్ణయించింది
- దాదాపు 40 వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించాలని నిర్ణయించింది
- వీటిలో రూ.48,000ల కోట్లతో 73 పనులకు పరిపాలనా ఆమోదం
- ఎన్నికల కోడ్ తొలగిపోవడంతో టెండర్ల ప్రక్రియ వేగవంతం చేసింది




అమరావతి : కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతిలో తిరిగి నిర్మాణాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు నుంచి రూ 15 వేల కోట్ల రుణం మంజూరు అయింది. నిర్మాణాల కొనసాగింపు కోసం సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానించింది. గతంలో నిలిచి పోయిన నిర్మాణాలను తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఆర్థికంగ గా నిధుల సమీకరణతో సిద్ధమైన ప్రభుత్వం నిర్మాణాల వేగం పెంచాలని డిసైడ్ అయింది.

నిర్మాణాలు మొదలు

అమరావతిలో కీలక అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఈ వారంలోనే దాదాపు 40 వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించాలని నిర్ణయించింది. ఈనెల 12 నుంచి 15 లోపు పనులు ప్రారంభించనున్నారు. అమరావతి నిర్మాణంలో భాగంగా నిధుల సమీకరణకు రుణం కోసం ప్రపంచబ్యాంకు,

## 2040 నాటికి చంద్రుడిపై మనిషిని దింపుతాం : కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్




2లో



న్యూఢిల్లీ : సమీప భవిష్యత్తులో భారత అంతరిక్ష రంగ ఆర్థిక వ్యవస్థ 44 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఇది దాదాపు ఐదు రెట్లు వృద్ధిని సూచిస్తుందని ఆయన అంచనా వేశారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్‌షిప్ నిర్వహించిన 'స్పేస్-టెక్ ఫర్ గుడ్ గవర్నెన్స్' కాన్క్లేవ్‌లో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రసంగించారు. నేషనల్ స్పేస్ ఇన్నోవేషన్ అండ్ అప్లికేషన్స్ ఇన్-స్పేస్‌ల గురించి ప్రస్తావించారు. ఇవి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించాయి, భారతదేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 8 బిలియన్ డాలర్లకు పెంచా యని అన్నారు. ప్రపంచ అంతరిక్ష పరి శోధనలో ఇండియా స్థాయి పెరుగుతుందని జితేంద్ర సింగ్ వ్యాఖ్యానించారు. ఆయన మాట్లా డుతూ.. మనం వేరే దేశాల సాయం తీసుకునే రోజులు పోయాయని, ఇప్పుడు భారతదేశం ఇతరులకు ఒక దారి చూపే స్థాయికి చేరుకుందని అన్నారు. అలాగే అంతరిక్ష రంగ అభి వృద్ధికి భారత ప్రభుత్వం చేస్తున్న కృషి

## సమరానికి సై - కేసీఆర్ కీలక నిర్ణయం..!!

### తెలంగాణలో రాజకీయ సమీకరణాలు ఆసక్తిగా మారుతున్నాయి.

- ఈ నెల 11న పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ కీలక సమావేశం ఏర్పాటు చేసారు
- ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి
- రెండు స్థానాల్లో అభ్యర్థు లను నిలబెట్టేలా కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు
- ప్రజా సమస్యలపై అసెంబ్లీ లో కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడుతామని కేసీఆర్ స్పష్టం

హైదరాబాద్ : ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తరువాత కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయంగా యాక్టివ్ కావాలని నిర్ణయించారు. ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాను న్నాయి. ఈ నెల 11న పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలతో కేసీఆర్ కీలక సమావేశం ఏర్పాటు చేసారు. ఎమ్మెల్సీ అభ్యర్థి విషయంలోనూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

మారుతున్న లెక్కలు

తెలంగాణ రాజకీయం కొత్త టర్న్ తీసుకుంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి



వివరాలు 2లో..

## తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదు: సీఎం రేవంత్ రెడ్డి



నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పద్మశాలి మహాసభ

ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

కులగణనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

## వాణిజ్య సంబంధాల బలోపేతానికే టారిఫ్ కట్స్.. ట్రంప్ ఒత్తిడేం లేదు..!



అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ఈ చర్యలు

సుంకాల తగ్గింపు చర్యలు నిజమే అయినా ట్రంప్ ఒత్తిడి ఈ నిర్ణయం తీసుకోలే

వరుసగా ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, నార్వే లాంటి దేశాలపై భారత్ సుంకాలను తగ్గించిందని అధికార వర్గాలు వెల్లడించాయి

గత ఏడాది ఇరుదేశాల మధ్య వాణిజ్యం రికార్డు స్థాయిలో 118.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది

న్యూఢిల్లీ : : భారత్ అధికంగా సుంకాలు వసూలు చేస్తోందన్న విష యాన్ని తాను బహిరంగంగా లేవనెత్తడం వల్లే ఆ దేశం సుంకాలను తగ్గించేందుకు అంగీకరిం చిందని అమెరికా అధ్యక్షుడు

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక... వారికి షాక్ ఇవ్వనున్న ఏఐసీసీ



## ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో 55 స్కూల్స్ వచ్చేశాయ్!



హైదరాబాద్ : :: అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించబోతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా నేతలు, మంత్రులతో కలిసి ఆయన ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు.

## మహిళా దినోత్సవ సభలో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే: హరీశ్ రావు



2లో

- పరేడ్ గ్రౌండ్ సాక్షిగా రేవంత్ అబద్ధాలు చెప్పారన్న హరీశ్ రావు
- మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు ఇచ్చి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- సీఎం, డిప్యూటీ సీఎం గోబెల్స్ ప్రచారంలో ఆరితేరిపోయారని విమర్శలు

హైదరాబాద్ : మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు ధ్వజమెత్తారు.

# పద్మశాలీలను అభ్యున్నతే లక్ష్యమే మా ప్రభుత్వం విధానం

### పద్మశాలీలకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ తెలంగాణ ప్రభుత్వం నుంచి రూ.కోటి అనౌన్స్



2లో

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో అఖిల భారత పద్మశాలి మహాసభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి

పద్మశాలీ సంఘ నాయకులు, తదితరులు హాజరై ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ..

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ లేదు

పద్మశాలీలు ఆత్మగౌరవంలోనే కాదు, త్యాగంలోనూ ముందుటారని అలాంటి పద్మశాలీలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించింది

మా లెక్కలపై బీఆర్ఎస్ , బీజేపీలు విమర్శలు చేయడం కాదని ఎక్కడ తప్పులు ఉన్నాయో చూపించాలి

హైదరాబాద్ : పద్మశాలిలు ఆర్థిక, రాజకీయ, ఉపాధి, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందేలా క్రియాశీలక నిర్ణయాలు తీసుకునేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వం రైతన్నలకు

# అమెరికాలో హిందూ దేవాలయంపై దాడి

న్యూఢిల్లీ : : అమెరికాలోని ఓ హిందూ దేవాలయంపై దాడి జరిగింది. కాలిఫోర్నియాలోని చినో హిల్స్ బాప్స్ స్వామినారాయణ్ మందిరంపై భారత్‌కు వ్యతిరేకంగా విద్వేషపు రాతలను రాశారు. గ్రాఫిటీ గ్రూప్ ఈ మందిరంపై విద్వేషం నింపేలా రాతలు రాసింది. అమెరికాలో మరో హిందూ టెంపుల్‌పై ఇలాంటి దాడే ఐదు నెలల క్రితం జరిగింది. కాగా బాప్స్ ఈ ఘటనపై స్పందించింది. హిందూ సమాజం ఈ విద్వేషానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడుతుందని తెలిపింది. చినో హిల్స్, సదరన్ కాలిఫోర్నియా కమ్యూనిటీ కలిసి ఈ విద్వేషాన్ని పాతుకపోకుండా చూస్తాము. మన ఉమ్మడి మానవత్వం, విశ్వాసం తప్పకుండా శాంతిని కోరుకుంటాయని బాప్స్ సోషల్ మీడియాలో పేర్కొంది. బాప్స్ స్వామినారాయణ్ మందిరంపై 'హిందూస్ గో బ్యాక్' అంటూ గ్రాఫిటీ రాతలు రాశారు. కాగా, ఈ ఘటనపు హిందూస్ ఇన్ నార్త్ అమెరికా సంస్థ ఖండించింది. మీడియా, మేధావులు అసలు హిందూ వ్యతిరేకత లేదని, హిందూ ఫోబియా అనేది కేవలం ఊహా జనితమే అని ప్రచారం చేస్తాయి. కానీ ఇలాంటి సంఘటనలు వారికి కనపడవు అని హిందూస్ ఇన్ నార్త్ అమెరికా పేర్కొంది. 2022 నుంచి ఇప్పటి వరకు 10 హిందూ మందిరాలపై దాడి జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై ఎఫ్‌బీఐ విచారణ జరపాలని హిందూ అమెరికా ఫౌండేషన్ డిమాండ్ చేసింది. పవిత్రమైన స్థలాల్లో యాంటీ హిందూ రాతలపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. అమెరికాలో హిందూ దేవాలయంపై దాడిని భారత ప్రభుత్వం ఖండించింది. కాలిఫోర్నియాలోని హిందూ దేవాలయంపై జరిగిన దాడి వార్తలను చూశాం. ఇలాంటి నీచమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రార్థనా స్థలాలకు తగిన భద్రత కల్పించాలని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏప్రిల్ 11న ఒంటిమిట్ట
## సీతారాముల కల్యాణం: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

అమరావతి : టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు నేడు వైఎస్సార్ జిల్లాలోని ఒంటిమిట్ట పుణ్యక్షేత్రంలో పర్యటించారు. ఇక్కడి కోదండ రామాలయంలోని కల్యాణ వేదికను పరిశీలించారు. త్వరలో శ్రీరామనవమి వస్తున్న నేపథ్యంలో, కల్యాణోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు స్పందిస్తూ, ఏప్రిల్ 5 నుంచి 15వ తేదీ వరకు ఒంటిమిట్ట రాముల వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. ఏప్రిల్ 11న సీతారాముల కల్యాణం ఉంటుందని తెలిపారు. ఒంటిమిట్ట రాముల వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువస్త్రాలు, ముత్యాలు, తలంబ్రాలు అందజేస్తారని వివరించారు. సీతారాముల కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ముత్యాల తలంబ్రాలు అందజేస్తామని బీఆర్ నాయుడు వెల్లడించారు.

## పాకిస్థాన్ కు వెళ్లొద్దు.. అమెరికా ట్రావెల్ అడ్వైజరీ

న్యూఢిల్లీ : పాకిస్థాన్ లో ఉగ్ర దాడులు జరిగే ప్రమాదం ఎక్కువ.. ఉన్నట్టుండి దాడులు జరగొచ్చు. వీలైనంత వరకూ ఆ దేశానికి వెళ్లకుండా ఉండడమే మంచిదంటూ అమెరికా తన పౌరులకు తాజాగా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. పాకిస్థాన్ వెళ్లేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటే భారత సరిహద్దు ప్రాంతాలకు, బలూచిస్థాన్, ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్ లకు అస్సలు వెళ్లొద్దని హెచ్చరించింది. ఆయా ప్రావిన్స్ లలో ఎప్పుడు ఎక్కడ ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందనేది చెప్పలేమని, పౌరులను లక్ష్యంగా చేసుకుని టెర్రరిస్టులు దాడులు జరిపే ప్రమాదం ఉందని తెలిపింది. నియంత్రణ రేఖ వెంట ఉగ్రవాద కార్యకలాపాలతోపాటు సైనిక ఘర్షణలు జరిగే అవకాశముందని హెచ్చరించింది. పాకిస్థాన్‌కు వెళ్లేవారూ ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. మార్కెట్లు, రవాణా కేంద్రాలు తదితర ఏరియాలలో పౌరులను, పోలీసులను, సైనికులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉందని చెప్పింది. ఈమేరకు శుక్రవారం (అమెరికా కాలమానం) ఈ ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. ఇందులో లైన్ ఆఫ్ కంట్రోల్ ఏరియాకు అస్సలు ప్రయాణించవద్దని లెవెల్ 4 హెచ్చరికలు జారీ చేసింది. సరిహద్దుల్లో మిలిటెంట్ గ్రూపులు దాడులు చేయొచ్చని, సరిహద్దులకు రెండువైపులా రెండు దేశాలు భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించాయని వివరించింది. పాక్ నుంచి భారత్ లో అడుగుపెట్టేందుకు ఉన్న ఏకైక అధికారిక మార్గం వాఘా బార్డర్ మాత్రమేనని, సరిహద్దులు దాటి భారత్ లో అడుగుపెట్టాలంటే వీసా తప్పనిసరి అని పేర్కొంది. ముందు వీసా తీసుకున్నాకే బార్డర్ వద్దకు వెళ్లాలని, వాఘా బార్డర్ వద్ద వీసా పొందే అవకాశం లేదని వివరించింది.

## తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి మహాసభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కులగణనతో బీసీలకు న్యాయం చేయాలన్నది రాహుల్ గాంధీ ఆశయం అని, తెలంగాణ వ్యాప్తంగా పకడ్బందీగా కులగణన చేశామని స్పష్టం చేశారు. కులగణన నచ్చనివారే సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కులగణనలో తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదని విమర్శించారు. తప్పుడు ప్రచారం చేస్తూ, బలహీన వర్గాల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర అని వెల్లడించారు. ఉద్యమం కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. నీడ లేని వాళ్లకు తన ఇల్లు ఇచ్చారని వివరించారు. అలాంటి మహనీయుడిని, తెలంగాణ వచ్చాక పట్టించుకోవడం లేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే మాజీ సీఎం వెళ్లలేదని పరోక్షంగా కేసీఆర్ పై విమర్శలు చేశారు. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ప్రకటించారు. తమ ప్రభుత్వంలో రైతులతో పాటు నేతన్నలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల్లోని స్త్రీలకు రెండు చీరల చొప్పు ఇస్తామని వెల్లడించారు. నేతన్నలకు రూ.1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## వాణిజ్య సంబంధాల బలోపేతానికే టారిఫ్ కట్స్.. ట్రంప్ ఒత్తిడేం లేదు..!

మొదటి పేజి తరువాయి

డొనాల్డ్ ట్రంప్ చెప్పుకోవడంపై భారత్ స్పందించింది. ట్రంప్ వ్యాఖ్యలను భారత అధికారిక వర్గాలు తోసిపుచ్చాయి. సుంకాల తగ్గింపు చర్యలు నిజమే అయినా ట్రంప్ ఒత్తిడి ఈ నిర్ణయం తీసుకోలేదని తెలిపాయి. అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పాయి. గతంలో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో వరుసగా ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, నార్వే లాంటి దేశాలపై భారత్ సుంకాలను తగ్గించిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇప్పుడు ఐరోపా సమాఖ్యతో, యూకేతో పలు ఒప్పందాల కోసం చర్చలు జరుగుతున్నాయని, ఈ క్రమంలోనే అగ్రరాజ్యంతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి సుంకాలను తగ్గించాలని న్యూఢిల్లీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేతప్ప అమెరికా భారత్‌పై విధించనున్న సుంకాల భయంతో కాదని అన్నారు.అయితే.. వ్యవసాయ ఉత్పత్తులు మినహా అన్ని వస్తువులపై సుంకాలను తగ్గించాలని అమెరికా భారత్‌ను కోరింది. వాస్తవానికి భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. గత ఏడాది ఇరుదేశాల మధ్య వాణిజ్యం రికార్డు స్థాయిలో 118.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2030 నాటికి దీన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో భారత్ ముందుకు వెళ్తోంది.కాగా భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ పలుమార్లు చెప్పారు. భారత్‌ను టారిఫ్ కింగ్‌గా అభివర్ణిస్తూ.. భారత్ తన వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్, చైనా దేశాలపై తాము విధించే సుంకాలు అమెరికా దశను మార్చనున్నాయని అన్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక...
## వారికి షాక్ ఇవ్వనున్న ఏఐసీసీ



హైదరాబాద్ : తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల కు నగారా మోగిన సంగతి తెలిసిందే. మార్చ్ 20న జరగబోయే ఈ ఎన్నికలకు, 10వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. కాగా శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న అభ్యర్థుల సంఖ్యను బట్టి 4 స్థానాలు రానున్నాయి. అయితే ఈ నాలుగు స్థానాల అభ్యర్థుల కోసం సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క(), ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ పెద్దలతో మంతనాలు సాగిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ తో రాష్ట్ర నాయకులు జరిపిన జూమ్ మీటింగ్ చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్టు సమాచారం. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఐ )కి ఒక సీటు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్టానం మరో కీలక నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. ఈసారి కొత్తవారికి ఛాన్స్ ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికి, కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో ఉన్నవారికి అవకాశం ఇవ్వకూడదని నిర్ణయించిన్నట్టు తెలుస్తోంది. ఆదివారం సాయంత్రం అధిష్టానాన్ని మీనాక్షీ నటరాజన్ నివదిక ఇవ్వనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్ కు ఒక ఎమ్మెల్సీ స్థానం రానుంది. బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరనేది ఇంకా ఖరారు కానప్పటికీ.. సత్యవతి రాథోడ్ , దాసోజు శ్రవణ్ లను గులాబీ బాస్ డిసైడ్ చేయనున్నట్టు ఆ పార్టీ వర్గాల సమాచారం.

# అమరావతిలో కీలక అడుగులు




మొదటి పేజి తరువాయి

ఏడీబీ, హడ్కోలతో ఒప్పందం చేసుకున్నారు. రుణాల ద్వారా దశల వారీగా అమరావతి కోసం రూ 31వేల కోట్లు రానున్నాయి. నిలిచిపోయిన పనులకు ఈ ఏడాది జనవరిలో సీఆర్?డీఏ టెండర్ల ప్రక్రియ ప్రారంభించాయి. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వల్ల వీటి ఖరారు ఆలస్యమైంది. ఎన్నికల కోడ్ తొలగిపోవడంతో టెండర్ల ప్రక్రియ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కాంట్రాక్టర్లను ఖరారు చేసారు.

అధికారుల కసరత్తు

అమరావతిలో కొనసాగిస్తున్న నిర్మాణాల్లో భాగంగా గతంలో నిర్ణయించిన భవనాల డిజైన్లలో మార్పులు ఉండవని అధికారులు చెబుతున్నారు. తాజాగా అమరావతిలో 90 పనులు చేయాలని నిర్ణయించింది. వీటిలో రూ.48,000ల కోట్లతో 73 పనులకు పరిపాలనా ఆమోదం తెలిపింది. వీటిలో రూ.40,000 కోట్ల విలువైన 62 పనులకు టెండర్లు పిలిచింది. ఫైనాన్షియల్ బిడ్ల పరిశీల న అనంతరం ఏజెన్సీలను ఫైనల్ చేశారు. ఇప్పటి వరకు పిలిచిన టెండర్లలో నాలుగు పనులకు ఒక్క బిడ్ కూడా దాఖలుకాలేదు. ఎన్జీఓ, జీఓ క్వార్టర్ల పనులకు పిలిచిన టెండర్లకు ఎవరూ ముం దుకు రాలేదు. వీటికి కొత్తగా టెండర్లు పిలిచేందుకు అధికారులు కసరత్తు చేపట్టారు.

ప్రణాళికా బద్ధంగా

తాజాగా 8 పనుల టెండర్లను తెరిచారు. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక వసతుల కల్పనకు టెండర్ల గడువు ఈ నెల 5తో ముగిసింది. బంగ్లాలకు సంబంధించి రెండు పనుల టెండర్ల గడువు 7తో ముగిసింది. సాంకేతిక బిడ్లను తెరిచి అర్హతలను పరిశీలిస్తున్నారు. వీటిని రెండో కమిటీ పరిశీలనకు పంపనున్నారు. ఐకానిక్ టవర్ల పునాదుల పటిష్ఠత పరిశీలించాక నిర్మా ణానికి వీలుగా టెండర్లు పిలవాలని నిర్ణయించారు. దీంతో.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రణాళికా బద్ధంగా అమరావతి విషయంలో నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పుడు తిరిగి నిర్మాణాలు ప్రారంభిస్తున్న ప్రభుత్వం.. మూడేళ్ల కాల పరిమితి నిర్దేశించింది.

## ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో 55 స్కూల్స్ వచ్చేశాయ్!

మొదటి పేజి తరువాయి

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూ.11,600 కోట్లతో 55 పాఠశాల నిర్మాణం కోసం మంజూరు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిన్న జీవో విడుదల చేసినట్లు వెల్లడించారు. ఇంటర్‌నేషనల్ లేవల్, టెక్నాలజీతో వచ్చే ఇటు వంటి రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రైవేటులోనే కాదు దేశంలో కూడా ఎక్కడా లేదన్నారు. ఒక్కో స్కూల్ 20 నుంచి 25 ఎకరాల ప్రాంగణం, అద్భుతమైన క్రీడా మైదానాలు, టీచింగ్ చెప్పే స్టాఫ్ కూడా అక్కడే ఉండే విధంగా కావాల్సిన వసతులు కల్పిస్తున్నట్లు కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ ఎడ్యుకేషన్, మినీ థియేటర్ సహా అధ్యుతమైన డిజైన్ చేసి.. పేద విద్యార్థుల కోసం అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల నిర్మాణం ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే సిలబస్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రపంచాన్ని శాసించే కంపెనీల్లో పనిచేసే విధంగా ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనలతో విద్యపై ఫోకస్ పెట్టామని చెప్పారు. సమాజానికి మేలు చేయాలనే ఆలోచనతో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నా కూడా.. ప్రతి పైసా ప్రజల కోసం ఎలా ఖర్చు చేయాలా? అని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలను వినియోగించుకోవాలని సూచించారు.

## మహిళా దినోత్సవ సభలో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారని... అబద్ధానికి ప్యాంట్, షర్టు వేస్తే రేవంత్ రెడ్డిలా ఉంటుందని విమర్శించారు. మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారని... ఆ రుణాలు ఎలా ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. ఒకవేళ రూ.21 వేల కోట్ల రుణాలు నిజంగానే ఇచ్చి ఉంటే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి తోడు డిప్యూటీ సీఎం (మల్లు భట్టి విక్రమార్క) కూడా గోబెల్స్ ప్రచారంలో ఆరితేరారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిందే ఇస్తూ... రూ.21 వేల వడ్డీ లేని రుణం అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను కాంగ్రెస్ సర్కారు మరింత మోసం చేస్తోందని, ఇచ్చే రూ.5 లక్షల వడ్డీ లేని రుణం కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని ఆరోపించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గుండు సున్నా అని, కాంగ్రెస్ ప్రచారం అంతా బోగస్, డొల్ల అని హరీశ్ రావు విమర్శించారు. నిన్న మీ అబద్ధాలు వినలేక సభ నుంచి మహిళలు వెళ్లిపోయారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అబద్ధాలు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు.

## 2040 నాటికి చంద్రుడిపై మనిషిని దింపుతాం: కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా వివరించారు. అంతరిక్ష బడ్జెట్ 2013-14లో 5,615 కోట్ల నుండి ఇటీవలి బడ్జెట్‌లో 13,416 కోట్లకు పెరిగిందని, ఇది 138.93 శాతం ఎక్కువ అని పేర్కొన్నారు. ఇస్రో ఇటీవల నావిక్ ఉపగ్రహంతో తన 100వ ఉపగ్రహ ప్రయోగాన్ని జరిపింది, ఇది భారతదేశ అంతరిక్ష ప్రయాణంలో కీలకమైన మైల్‌స్టోన్‌గా ఆయన అభివర్ణించారు. ఇండియన్ స్పేస్ రిసెర్చ్ రంగంలో స్టార్టప్‌ల సంఖ్య పెరుడుతూ మంచి ఆదాయ వనరుగా మారుతుందన్నారు. ఇండియా 433 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించింది, వాటిలో 396 ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో 2014 నుంచి జరిగాయి. ఈ ప్రయోగాలతో 192 మిలియన్ డాలర్లు, 272 మిలియన్ యూరోల ఆదాయాన్ని ఆర్జించాయని వెల్లడించారు. భవిష్యత్ అంతరిక్ష కార్యకలాపాలపై దృష్టి సారించి, అంతరిక్ష పరిశోధన కోసం ఇండియా సిద్ధం చేసుకున్న ప్రణా ళికను ఆయన తెలిపారు. భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష మిషన్.. గగన్‌యాన్ మిషన్ కోసం ట్రయల్స్ 2025 చివరి నాటికి %=వాదీూ% మిషన్‌తో ప్రారంభం కానున్నాయని ఆయన ప్రక టించారు. ఈ మిషన్ కోసం నలుగురు వ్యోమగాములను గుర్తించారు, ఒకరిని ఇప్పటికే అమెరికా అంత ర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించడానికి ఆహ్వానించింది. 2035 నాటికి ఇండియా, "భారత్ అంతరిక్ష్ స్టేషన్"ను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2040 నాటికి భారతదేశం తన మొదటి వ్యోమగామిని చంద్రునిపైకి పంపాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. ఆర్థిక వ్యవస్థకు ప్రధాన స్తంభాలలో ఒకటైన భారత వ్యవసాయ రంగంలో అంతరిక్ష సాంకేతికత పాత్రను కూడా కేంద్ర మంత్రి వివరించారు. వాతావరణ అంచనా, కమ్యూనికేషన్, విపత్తు సంసిద్ధత, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, పట్టణ ప్రణాళిక, భద్రతను మెరుగుపరచడంలో ఇది అమూల్యమైన శక్తిగా మారిందని పేర్కొన్నారు. పొరుగు దేశాలు భారతదేశ ఉపగ్రహ వ్యవస్థలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని, లోకల్ స్పేస్ లీడర్‌గా ఇండియా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ గర్వంగా చెప్పారు.

## పద్మశాలీలను అభ్యున్నతే లక్ష్యమే మా ప్రభుత్వం విధానం

మొదటి పేజి తరువాయి



ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో నేతన్నలకూ అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్న విధానపరమైన నిర్ణయంతో పని చేస్తున్నదన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో అఖిల భారత పద్మశాలి మహాసభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ , పద్మశాలీ సంఘ నాయకులు, తదితరులు హాజరై ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. పద్మశాలీలు ఆత్మగౌరవంలోనే కాదు, త్యాగంలోనూ ముందుటారని అలాంటి పద్మశాలీలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని ధ్వజమెత్తారు. టైగర్ నరేంద్ర త్యాగం లేకుండా మలిదశ తెలంగాణ ఉద్యమం ముందుకు సాగలేదనేది నిజం అన్నారు. అలాంటి ఆలె నరేంద్రను కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిగా చేస్తే కేసీఆర్ అనే ధృతరాష్ట్రుడు ఆలె నరేంద్ర పార్టీని బీఆర్ఎస్ లో విలీనం చేసుకోవడమే కాకుండా ఆయనను ఖతం చేసిన కథ పద్మశాలీలందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ పద్మశాలీలను రాజకీయంగా ప్రోత్సహించిందన్నారు. ఏ మాత్రం అవకాశం వచ్చినా పద్మశాలీలను అభ్యున్నతే లక్ష్యమే మా ప్రభుత్వం విధానం అన్నారు.

ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు:

బీఆర్ఎస్ పెట్టినప్పుడు నీడ కల్పించిన కొండా లక్ష్మణ్ బాపూకు కేసీఆర్ నిలువ నీడ లేకుండా చేశారని ఆయన చనిపోతే కనీసం చూడటానికి వెళ్లలేదని మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ లేదు. గత ప్రభుత్వం ఆ ప్రయత్నమూ చేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఐఐహెచ్‌టీ సాధించడమే కాకుండా దానికి కొండా లక్ష్మణ బాపూజీ పేరు పెట్టుకున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆదర్శమూర్తిగా నిలిచిన లక్ష్మణ్ బాపూజీ పేరును ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి పెడతామని ప్రకటించారు. తెలంగాణ సాధన, తెలంగాణ నిర్మాణంలో పద్మశాలీలది గొప్ప పాత్ర అని కొనియాడారు. గత పాలకుల కుటుంబాలు జోలె పెట్టుకుని సిరిసిల్లకు వస్తే ఆ జోలెలో ఓట్లు, నోట్లు వేసి వారికి రాజకీయ నీడ ఇచ్చింది పద్మశాలిలు కాదా అన్నారు.

మార్కండేయ భవనం నిర్మాణానికి రూ.కోటి:

మహారాష్ట్రలోని షోలాపూర్ లో మన పద్మశాలీలు చాలా మంది ఉన్నారని అక్కడ పద్మశాలీ ఆత్మగౌరవాన్ని నిలిపేలా మార్కండేయ భవనం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయలు ఇచ్చి సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పద్మశాలిల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నానని సీఎం చెప్పారు. మీ సోదరుడు రేవంత్ అన్న ముఖ్యమంత్రిగా ఉన్నారు. మీకు కావాల్సిన పనులు చేయించుకోండి. చేయించుకోకపోతే అది మీ తప్పే అవుతుంది. మీరు అడిగింది ఇవ్వడం నా కర్తవ్యం అన్నారు. మీ అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలతో రావాలని వాటిని ఆమోదించే బాధ్యత నాది అని చెప్పారు. తెలంగాణకు రెండో ముఖ్యమంత్రిగా అత్యంత చిన్న వయసులో నాకు ఈ పదవి వచ్చింది. మీ అభిమానాన్నే నేను ఆశిస్తున్నాను. మీరు నన్ను గుండెల్లో పెట్టుకోండి మీ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పద్మశాలీలు ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరల బిల్లులు బకాయిలు పెట్టి ప్రభుత్వాన్ని మాకు అప్పగించిందన్నారు. గత ప్రభుత్వం నాసిరకమైన బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. మేము వచ్చాక ఆ ఆర్డర్లను రద్దు చేస్తే నేతన్నలు ఇబ్బందులు పడతారని టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులు నా దృష్టికి తీసుకువచ్చారు. దాంతో ఈ రాష్ట్రంలోని 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇచ్చేలా ఒక కోటి 30 లక్షల చీరలు పద్మశాలీలకు ఆర్డర్ ఇచ్చామన్నారు.

కులగణనను పురిటిలోనే గొంతునొక్కాలని కుట్ర:

కులగణనను పురిటిలోనే గొంతునొక్కాలని కొంత మంది కుట్ర చేస్తున్నారని సీఎం ఆరోపించారు. ఆ కుట్రదారులను తిప్పికొట్టాలని మీ శక్తి, యుక్తిని ప్రదర్శించి నాకు అండగా నిలబడాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి చూపిస్తానన్నారు. మా లెక్కలపై బీఆర్ఎస్ , బీజేపీలు విమర్శలు చేయడం కాదని ఎక్కడ తప్పులు ఉన్నాయో చూపించాలని అసెంబ్లీలో సవాల్ విసిరితే తోకముడిచారన్నారు. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్దం అయితే అది కేంద్రంలో నరేంద్ర మోడీ మెడ మీద కత్తిలా మారుతుందని అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలిసి తొండి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# సమరానికి సై - కేసీఆర్ కీలక నిర్ణయం..!!

మొదటి పేజి తరువాయి



కావటంతో ఇప్పుడు కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల కేంద్రంగా కొత్త వ్యూహాలు అమలు చేసేందుకు అధికార - విపక్ష పార్టీలు సిద్దం అవుతున్నాయి. ఈ సమావేశాలకు మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ మేరకు ఇప్పటికే పార్టీ నేతలకు స్పష్టత ఇచ్చారు. ఈ నెల 11న పార్టీ ఎమ్మెల్సీలు - ఎమ్మెల్యేల తో కేసీఆర్ కీలక భేటీ ఏర్పాటు చేసారు. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని టార్గెట్ చేయటం పై కేసీఆర్ పార్టీ ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేయనున్నారు.

బరిలో ఒకరా .. ఇద్దరా

తాజాగా పార్టీ నేతలతో సమావేశమైన కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కీలక వ్యాఖ్యలు చేసారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని చెప్పుకొచ్చారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీ లో కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడుతామని కేసీఆర్ స్పష్టం చేసారు. కాగా 12వ తేదీ నుంచి 27వ తేదీవరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై సమావేశంలో చర్చ జరుగుతోంది. రెండు స్థానాల్లో అభ్యర్థు లను నిలబెట్టేలా కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. అలాగే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనక్కి రప్పించేలా కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. సంఖ్యా బలం పైన స్పష్టత వచ్చిన తరువాత ఇద్దరిని బరిలోకి దించాలా.. ఒకరినే ఖరారు చేయాలా అనేది కేసీఆర్ నిర్ణయం తీసుకోను న్నారు. ఈ సాయంత్రానికి కేసీఆర్ ఈ విషయంలో నిర్ణయం వెలువరించే అవకాశం కనిపిస్తోంది.

### 11న కీలక భేటీ

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ఏప్రిల్ 27 నాటికి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసం తంలోకి అడుగుపెట్టేవేళ సిల్వర్ జూబ్లీ పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. అలాగే ఏప్రిల్ 10న బీఆర్ఎస్ ప్రతినిధుల సభ హైదరాబాద్ వేదికగా జరుగ నుంది. ఇక, గతంలో అసెంబ్లీ బడ్జెట్ రోజున మాత్రమే కేసీఆర్ సభకు హాజరయ్యారు. ఇప్పుడు సభకు కేసీఆర్ హాజరవుతానని చెబుతున్నారు. పూర్తిగా సమావేశాలకు వస్తారా.. బడ్జెట్ ప్రసంగం నాడు మాత్రమే పరిమితం అవుతారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. కాగా, 11న ఎమ్మెల్యేలతో నిర్వహించే సమావేశంలో కేసీఆర్ కీలక నిర్ణయాలు వెలువరించే అవకాశం కనిపిస్తోంది.

# ఫోటోలోని అనుమానిత వ్యక్తి వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వగలరు రామడుగు పోలీస్



రామడుగు ( జనం రిపోర్టర్ ) : రామడుగు మండలం గుండి గ్రామానికి చెందిన మడ్డి వెంకటస్వామి సన్ ఆఫ్ మల్లయ్య తన టి వి ఎస్ జూపిటర్ నెంబర్ 7260 గల బండి ని గుండి భారత్ పెట్రోలు బంక్ ఎదురుగా నిలిపి ఉండగా ఫిబ్రవరి 05 బుధవారం రోజున అందాజ మధ్యాహ్నం 12:30ని"లకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగలించారని ఫిబ్రవరి 08 శనివారం రోజున పోలీసు స్టేషన్ కి వచ్చి పిర్యాదు ఇవ్వగా ఇట్టి కేసు పై ఎఫ్ ఐ ఆర్ జారి చేసి ధర్యాప్తు జరుపుతున్నట్లు రామడుగు పోలీసులు తెలిపారు.దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఈ కింద ఇవ్వబడ్డ అనుమానిత వ్యక్తి ఫోటో ని రిలీస్ చేయడం జరిగింది.ఇట్టి ఫొటో లోని వ్యక్తి కనిపించినచో రామడుగు పోలీస్ వారికి సమాచారామివ్వవలసిందిగా తెలిపారు.

# అవని నుండి అంతరిక్షం దాకా "అతివ"లదే అందలం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : చొప్పదండి పట్టణం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూపాశ్యాం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ మాట్లాడుతూ.... కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి మిషన్ 2025 పథకాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులను



చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025 పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పదం వైపు నడిపించే విధంగా ఈ యొక్క ప్రభుత్వం కార్యక్రమాలను రూపొందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. మహిళల ఆర్థిక అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని మహిళలు అన్ని రంగాల్లో తమ యొక్క నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని అన్నారు.కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప మాట్లాడుతూ....చొప్పదండి పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు వివిధ రంగాలకు చెందినటువంటి మహిళలను గౌరవించడం,అలాగే వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి మహిళలు కృషి చేస్తున్న విధానం ఎంతగానో రేపటి సమాజానికి ఉపయోగపడుతుందన్నారు.మహిళలు అన్ని రంగాలలో ఉంటూ వారి జీవన విధానాన్ని రోజురోజుకు మెరుగుపరచుకొని మహిళల అభ్యున్నతికి పాటుపడే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.గతంలో ఈ దేశం కోసం వీరవనితలు మహిళలు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మహిళపై ఉందని,ఒక ఇంట్లో ఒక ఇల్లాలు ఏ విధంగా అయితే తన ఇంటిని చక్కదిద్దుతుందో మహిళలు కూడా ఈ దేశ పురోగతికి ఎంతగానో కృషి కృషి చేయాలని రాజకీయంగా, విద్యా, ఉద్యోగ,రంగాలలో రాణించాలని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 33 శాతం మహిళా బిల్లులో బీసీ మహిళలకి సబ్ కోటా కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు,ఐకేపీ ఏపీఎం నార్మధ,ఎస్ ఐ అనూష, డాక్టర్ ప్రీతీ మెప్మా రేప్ లు, మండల సంఖ్య సభ్యులు అధ్యక్షులు, ఆశలు, అంగన్వాడీ టీచర్స్ వివిధ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లను అందజేసిన అధికారులు.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ప్రత్తిపాడు శాసన సభ్యులు డా బూర్ల రామాంజనేయులు, ఐఏఎస్, (రిటైర్డ్) వారి సతీమణి శ్రీమతి చింతకుంట జయమ్మ గారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి .నాగలక్ష్మి ఐఏఎస్ వారు, గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి రేణుక డిఈఓ గారు మరియు శ్రీ ఉప్పుటూరి చిన్న రాములు, చైర్మన్, శ్రీ ఉప్పుటూరి చిన రాములు ట్రస్ట్, పుల్లడిగుంట వారి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పరీక్షల కిట్లను అందజేయడం జరిగింది.

# గ్రామ సేవలో కాపా వారి కుటుంబ సేవలు చిరస్మరణీయం..

## పక్క గ్రామాల వారు కూడా ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.

## : ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ ( జనం రిపోర్టర్ ) : :నందిగామ మండలం : కమ్మవారిపాలెం గ్రామం నందు ఆదివారం నాడు కాపా రామ సీతమ్మ ప్రేరణతో కుమారులు కాపా కృష్ణ ప్రసాద్, కాపా రవీంద్రనాథ్, కాపా భాను ప్రసాద్ గార్లు 3 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, గ్రామ సర్పంచ్, గ్రామస్తులు మరియు కూటమినేతలతో కలిసి ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. నా చిన్నతనం బాల్యం మొత్తం కాకతీయ విద్యాసంస్థలోనే పూర్తి చేశాను.మా గురువు కాపా రవీంద్రనాథ్ కు నా హృదయపూర్వక అభినందనలు. తల్లి మాట జవదాటని కుమారులు కాపా వారి కుటుంబం రామ సీతమ్మ ప్రేరేపణతో గ్రామ దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన కాపా వారి సోదరులకు శుభాకాంక్షలు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామ ప్రయోజనార్థం బస్ షెల్టర్ ను ప్రారంభించాను ఈరోజు ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగినది. కమ్మవారిపాలెం గ్రామం అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం కమ్మవారిపాలెం గ్రామ రూపురేఖలను మార్చి అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తాను. మరలా ఎన్నికలకు వచ్చేనాటికి గ్రామాభివృద్ధిని చేసి మీ ముందుకు వస్తా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన నేతగా అభివృద్ధి ప్రదాతగా ఉండటం మనం చేసుకున్న అదృష్టం, చంద్రబాబు నాయుడు ఆలోచన ఎప్పుడూ గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పించాలనే ఉంటుంది.



కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 8 మాసాల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ అంతటా గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ గా రహదారులను అభివృద్ధి చేశాము. చుట్టుపక్కల గ్రామాల వారు కమ్మవారిపాలెం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం కాపా రామ సీతమ్మ ని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# ఆదాయం మిన్న.. సౌకర్యాలు సున్నా..

- ఎన్నికల హామీగా మారిన నార్పల బస్టాండ్
- నిలువ నీడ లేక ప్రయానికుల పాట్లు
- ట్రాఫిక్ అంతరాయంతో బస్సు డ్రైవర్ల ఇక్కట్లు





నార్పల ( జనం రిపోర్టర్ ) : జిల్లాలోనే అతి పెద్ద మండలాల్లో ఒకటైన నార్పలలో ప్రయాణీకులకు ప్రత్యేక బస్ షెల్టర్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళ్తే నార్పల మండల పరిధిలోని దాదాపు 32 గ్రామాల ప్రజలతో పాటు పుట్లూరు, యల్లనూరు, తాడిమర్రి, బుక్కరాయసముద్రం, శింగనమల మండలాల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు విద్య, వ్యాపారం, వైద్యం వంటి పలు అవసరాల నిమిత్తం నార్పల కేంద్రంగా ప్రతి రోజు దాదాపు వేలాది మంది ప్రయాణం సాగిస్తుంటారు. దీని ద్వారా ఆర్టీసీ కి లక్షలాది రూపాయలు ఆదాయం వస్తోంది. వివిధ ప్రాంతాలకు వెళ్ళడానికి నిత్యం వేలాది మంది ప్రయానీకులు వేచి ఉండే నార్పలలో కనీసం బస్ షెల్టర్ సౌకర్యం ఏర్పాటు చేయడంలో ఆర్టీసీ వారు విఫలమయ్యారు. బస్సుల కోసం పడిగాపులు కాచే ప్రయానికులు నిత్యం ఎండకు ఎండుతూ, వర్షానికి నానుతూ ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.

### ఎన్నికల హామీగా మారిన బస్టాండ్

ప్రజల ఇబ్బందులు గుర్తించి వారికి తగిన సౌకర్యాలు కల్పించాల్సిన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు నార్పల బస్టాండ్ కేవలం ఎన్నికల వాగ్దానంగా మారింది. ఎన్నికలు సమీపిస్తే చాలు ప్రతి రాజకీయ పార్టీ బస్టాండ్ ని సందర్శించడం ఉకదంపుడు ఉపన్యాసాలతో ఊరించి గాలిలో బస్టాండ్ నిర్మాణం చేపడుతున్నారేతప్పా గెలిచిన తరువాత అటు వైపుగా వెళ్తున్నా సరే బస్టాండ్ వైపు, ప్రయానీకుల ఇబ్బందులను కన్నెత్తి చూసిన పాపాన పోలేదు.

### బస్ డ్రైవర్లకు తప్పని తిప్పలు.

బస్టాండ్ ఉన్నదే ఇరుకిరుకు అయితే ఒకవైపు ఆటోలు, మరో వైపు ద్విచక్ర వాహనాలు, తోపుడు బండ్లు ఎక్కడికక్కడ రోడ్డు అడ్డంగా పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలుగజేస్తున్నారు. పద్మవ్యూహం లాంటి ఈ ట్రాఫిక్ ని చెందించలేక అనేక మంది డ్రైవర్లు నార్పల రూట్ కి రావాలంటేనే వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు నార్పలలో బస్టాండ్ నిర్మించి ప్రయానీకుల ఇక్కట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే బస్టాండ్ ప్రాంతంలో ఒక పోలీస్ ని ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చేయాలని డ్రైవర్లు కోరుతున్నారు.

# ఎల్లకొండ గ్రామంలో పార్వతి పరమేశ్వరుల ఘనంగా జరిగే జాతర ఉత్సవాలు..!!



ఆహ్లాదమే నిండా ఎల్ల కొండ...!!

అద్భుత కళాఖండాలతో

ఆలయ నిర్మాణం....!!

ఎటు చూసినా ఆహ్లాదకర వాతావరణం...!!

కొలిచిన వారికి కొంగు బంగారం...!,

వారం రోజుల పాటు పార్వతీ పరమేశ్వరుల కనివిని ఎరుగని బ్రహ్మోత్సవాలు...!

ఎల్లకొండ పార్వతి పరమేశ్వరుల

ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : నవాబు పేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో ఐదవ తేదీ నుండి 12వ తేదీ వరకు ఎల్లకొండ పార్వతి పరమేశ్వరుల జాతర ఘనంగా జరుపుటకై పలు గ్రామాలకు ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరూ హాజరయ్యి మక్కువలు తీర్చుకోవాలని పార్వతి పరమేశ్వర ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్త అట్లున్న భరత్ రెడ్డి పేర్కొన్నారు.ఆది దంపతులకు నిలయమైన అందమైన ప్రకృతి నడుమ ఆధ్యాత్మిక క్షేత్రంగా విలసిల్లుతూ ..అద్భుతమైన కట్టడాలతో అలనాటి కాకతీయ కళా వైభవానికి ప్రతిరూపంగా నిలుస్తూ... చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా ఎన్నో జ్ఞాపకాలకు మధుర ఘట్టాలను తనలో దాచుకున్న గొప్ప పుణ్యక్షేత్రం ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయం...

### కొలిచిన వారికి కొంగు బంగారం...

ఎల్లకొండ గుట్టపై వెలసిన పార్వతీపరమేశ్వరులు కొల్చిన వారి కోరికలు తీర్చే కొంగు బంగారంగా నిలుస్తోంది. నిత్యం వందల సంఖ్యలో భక్తులు పార్వతీ పరమేశ్వరులను దర్శించుకొని తమ ముడుపులు, మొక్కలను చెల్లించుకున్నారు. పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్న వారికి వారి కోరికలు తప్పక నెరవేరతాయని ఇక్కడి ప్రజల నమ్మకం. పార్వతీ పరమేశ్వరుల ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపిస్తూ భక్తులకు, విహార యాత్రికులకు మానసిక ప్రశాంతతతో పాటు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తుంది.

### వెయ్యేళ్ల చరిత్ర...!!

ఈ ప్రాంతంలో జైనులు బౌద్ధులు ఎక్కువ నివసించేవారని తెలుస్తున్నది. గుట్టపై కనిపించే జైన విగ్రహాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 12వ శతాబ్దంలో పొట్ల చెరువు ప్రస్తుతం పటాన్ చెరువు పరిపాలించే రాజు జైన మతాన్ని అవలంబించే వాడు తన భార్య వీరశైవ వీరిద్దరి మధ్య చెలరేగిన కలహాలు విపరీతాలకు దారి తీశాయనీ చరిత్రకారులు చెబుతున్నారు. ఇరువర్గాలకు చెందిన పండితులకు మధ్య పాండిత్య పోటీలు నిర్వహించి, ఓడిన వర్గం రాజ్యాన్ని వదిలి వెళ్లాలని షరతులు పెట్టుకున్నారట ఈ దంపతులు.ఈ పోటీల్లో వీరశైవులు విజయం సాధించడంతో ఒప్పందం ప్రకారం అక్కడ నుంచి వెళ్ళిపోయారు. జైనుల స్థావరాలన్నింటినీ వీరశైవులు చేజిక్కించుకున్నారు.అంతేకాదు వారికి సంబంధించిన విగ్రహాలను నిర్మాణాలను ధ్వంసం చేశారని ప్రచారం కూడా ఉంది. గుట్టపై ధ్వంసమైన కనిపించే జైన విగ్రహాలు ఊరి మధ్యలో శిథిలావస్థకు చేరిన శంభు లింగేశ్వరాలయం దీనికి ప్రత్యక్ష సాక్ష్యంగా చెబుతారు గ్రామస్థులు. ఆ సమయంలో ఇక్కడికి వచ్చిన సుగ్గలదేవి శైవ మత అభివృద్ధికి నాంది పలికినట్లు వారు చెప్పారు.

### కాకతీయుల కళాభవం....!!

కాకతీయులు మొదట జైనులు అనంతరం వారు శైవులుగా మారారు. ఊరి మధ్యలో ఉన్న పురాతన శంభు లింగేశ్వర ఆలయం కాకతీయుల కళా వైభవానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది. ఆలయం నిర్మాణ శైలి అచ్చం ఓరుగల్లులోని రామప్ప దేవాలయాన్ని తలపించడం సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అద్భుత మందిరం శిథిలావస్థకు చేరిపోవడం బాధాకరం. ఆలయం బయట అద్భుతంగా చెక్కబడిన నాగ దేవత శిల్పాలు పడి ఉన్నాయి. స్తంభాలు చెక్కిన తీరు వాటిపై అద్భుతమైన నెలకొల్పిన శైలి కాకతీయులు ఈ దేవాలయ నిర్మాణం పై తీసుకున్న శ్రద్ధను ప్రస్ఫుటంగా తెలియజేస్తున్నది..

### కొండే హద్దు...!!

ఎలా అంటే హద్దు. కొండ అంటే గుట్ట. గుట్టనే హద్దుగా కలిసిన ఊరు కాబట్టి... దీనికి ఎల్లకొండ అనే పేరు వచ్చినట్లు స్థానికులు చెప్పారు. పార్వతీపరమేశ్వరులు కొలువై ఉండే కైలాసాన్ని వెండికొండగా ఆదిదంపతులు వెలిసినందునే ఈ ఊరిని వెండికొండగా కూడా పిలిచినట్టు తెలుస్తున్నది

### శ్రీశైలం దాకా సొరంగం...!!

గుట్టపై అమ్మవారి ఆలయం పక్కనే ఒక సొరంగం ఉంది. రెండు ద్వారాలు కలిసిన ఈ సొరంగం గురించి చాలా కథలు ప్రచారంలో ఉన్నాయి. ఇది సంగారెడ్డి జిల్లా మాందపురం పార్వతి పరమేశ్వర గుట్ట వరకు ఉందని, శ్రీశైలం వరకు మరోదారి ఉన్నదని పెద్దలు చెప్పేవారట. అయితే మనిషి పాకుతూ వెళ్ళ గలిగే అంత సందు మాత్రమే ఉన్న సొరంగంలోకి 4 అడుగుల దూరానికి మించి ఎవ్వరు ముందు కెళ్లేసహాసం చేయలేదట. అయితే ఆత్మ రక్షణ కోసం అప్పటి పాలకులు ఆ సొరంగాన్ని తవ్వించి ఉంటారని చరిత్రకారులు చెబుతున్నారు.

### ఈ ఆలయం ఎక్కడ ఉంది... ఎలా వెళ్లాలి....?

వికారాబాద్ నుండి సుమారు 25 కిలోమీటర్లు, శంకర్ పల్లి నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ గ్రామానికి హైదరాబాద్ నుంచి రైలు మార్గం లేదా రోడ్డు మార్గం ద్వారా శంకర్ పల్లి, వికారాబాద్ చేరుకుని అక్కడనుంచే బస్సుల్లోనూ, ఆటోల్లోనూ వెళ్లవచ్చు. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండల కేంద్రం నుంచి ఎల్లకొండ గ్రామానికి రవాణా సౌకర్యం ఉంటుంది. శంకర్ పల్లి రైల్వే స్టేషన్ లో దిగి పదిహేను కిలోమీటర్లు ఆటో లేదా బస్సు ద్వారా చేరుకోవచ్చు. ఒక్కపటి రంగారెడ్డి జిల్లా, నేటి వికారాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామం ఎల్లకొండ. మారుమూల గ్రామం అంటే చిన్న పల్లెటూరు ఏం కాదు. ఒకప్పుడు చుట్టుపక్కల నాలుగైదు గ్రామాలను తన హద్దుల్లోనే కలిపేసుకున్న మేజర్ గ్రామ పంచాయతీ ఎల్లకొండ. ఎన్నో రాజ వంశాల ఏలుబడిలో సిరి సంపదలతో తులతూగింది.

### ఉత్సవాల వివరాలు...!!

26 న ఉదయం 8 గంటల నుంచి స్వామివారి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, ధ్వజారోహణం, అఖండ దీపారాధన రాత్రికి జాగరణ, భజనలు చేస్తారు. 5న రుద్రాభిషేకం, బిల్వార్చన, అమ్మవారికి పుష్పార్చన రాత్రి 9 గంటలకు నందివాహన సేవ. 6న అభిషేకం, శివ సహస్ర నామార్చన, అమ్మవారికి కుంకుమార్చన,రాత్రికి శేషవాహన సేవ. 7న అష్టమి స్వామివారికి, అమ్మవారికి నిత్యార్చనలు,8న నాలుగు గంటలకు పల్లకి సేవ 6 గంటలకు అగ్నిగుండం మహోత్సవం 8న ఉదయం ఎనిమిది గంటలకు రుద్రాభిషేకం,అమ్మవారికి విశేషార్చనలు, 11:00 నుంచి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం. 9న ఉదయం 8 గంటల నుంచి అభిషేకాలు, అర్చనలు సాయంత్రం 6 గంటలకు కలశరోహణం, గుమటం ఎక్కించుట.10న తెల్లవారుజామున 4 గంటలకు రథోత్సవం, ఉదయం 8 గంటల నుంచి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి లలిత సహస్ర నామార్చన.11న నిండు జాతర 12న నాగవల్లి (నాగవల్లి) కార్యక్రమాలు జరుగుతాయని దేవాలయ అర్చకులు తెలిపారు.

### అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం...

### ఆలయ ధర్మకర్తల మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి....

ఉత్సవాలకు కొన్ని వేల మంది భక్తులు తరలి వస్తారని ఎల్లకొండ శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆలయ ధర్మకర్తల మండలి పట్లోళ్ల భరత్ రెడ్డి అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వారం రోజుల పాటు నిత్యం వేలమంది భక్తులు వస్తారని చెప్పారు. కరోనా మహమ్మారి దృశ్య భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని వారన్నారు.

### ప్రధాన అర్చకులు- మడుపతి నాగేశ్వరయ్య స్వామి....

జైనులు బౌద్ధులు కాలంనాటి ఎన్నో ఆధారాలు మా ఊరిలో కనిపిస్తున్నాయి. ఇక్కడ తవ్వకాలు జరిపిన శివలింగాలు,శిల్పకళాలుబయటపడుతున్నాయి. మరింత లోతైన వయక్తమవుతున్నాయి .పరిశోధన జరిపేందుకు పురావస్తుశాఖ అధికారులు చొరవ చూపాలి. ఈ పుణ్యక్షేత్రం కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తుంది.

### గొప్ప చరిత్ర గల పుణ్యక్షేత్రం...

రావుగారి వెంకట్ రెడ్డి...గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు..ఎల్లకొండ గ్రామం మా గ్రామంలో ఉన్న పార్వతీ పరమేశ్వరుల ఆలయం గొప్ప పుణ్యక్షేత్రంగా చెప్పుకోవచ్చు. మా గ్రామంలో హద్దుగా ఉన్న గుట్టపై వెలసిన శివాలయానికి వెయ్యేళ్లకి పైగా చరిత్ర ఉంది.ఇక్కడ బయల్పడిన గృహాలు విగ్రహాల గురించి అధ్యయనం చేస్తే ఊరి చరిత్ర మరింత తెలిసే అవకాశం ఉంది.

### కొలిచిన వారికి కొంగు బంగారం...సుమలత మాణిక్య రెడ్డి...మాజీ ఎంపీటీసీ..

ఎల్లకొండ పార్వతీ పరమేశ్వర ఆలయం కొలిచిన వారి కోరికలు



తీర్చే కొంగు బంగారంగా నిలుస్తోంది. పార్వతీ పరమేశ్వరులను దర్శించి కొని తమ ముడుపులు,మొక్కులుచెల్లించుకుంటారు. ఎటు చూసినా పచ్చని చెట్లు పంటపొలాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఎత్తైన గుట్టపై పార్వతీపరమేశ్వరులు వెయ్యేళ్ళ క్రితం కొలువుదీరారు అని గ్రామస్తులు చెబుతుంటారు.

## ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ జయప్రద సోదరుడు రాజా బాబు దశదినకర్మ కు హాజరైన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్....



రామగుండం( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 09. ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ జయప్రద సోదరుడు రాజా బాబు ఫిబ్రవరి 27, 2025న హైదరాబాద్‌లోని తన నివాసంలో మధ్యాహ్నం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ప్రముఖ సినీ నటి, మాజీ ఎంపీ జయప్రద గారి సోదరుడు రాజా బాబు ఫిబ్రవరి 27,



2025న హైదరాబాద్‌లోని తన నివాసంలో మధ్యాహ్నం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. రాజా బాబు గారి మరణ వార్త తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ,ఆయన సతీమణి మనాలి ఠాకూర్ దంపతులు, రాజా బాబు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు రాజా బాబు చిత్రపటానికి పూలమాల వేసి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం రాజా బాబు మరణం తో విషాదంలో ఉన్న వారి , కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన - ధూళిపాళ్ళ. నరేంద్ర కుమార్



పెదకాకాని( జనం రిపోర్టర్ ) : అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును పంపిణీ చేసిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ లబ్ధిదారుని వివరాలు.. పెదకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన వుయ్యూరు చలపతి రావు రూ. 1,62,000/-పెదకాకాని మండలం అనుమర్లపూడి గ్రామానికి చెందిన అద్దంకి గోపి రూ.56,778/-లి పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన లంకిరెడ్డి రఘునాథ రెడ్డి రూ.41,122/- మరియు షేక్ షాదీఖా గారికి 23,603/- చెక్కులను ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అందజేశారుఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాసనాభివృద్ధి పై అవగాహన కార్యక్రమం..



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యార్థుల విద్యాసనాభివృద్ధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సొంత పనితో పాటు విద్యాసనాభివృద్ధి, భవిష్యత్తు విజయాలపై తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యా సామాగ్రిపై వివిధ వస్తువులు గుర్తింపు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారి పురోగతిపై తల్లిదండ్రులతో చర్చించారు. ఏజీఎం దాసం శివ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి దేవి, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకే కేటాయించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలిసిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసి ప్రతినిధులు.....



రామగుండం( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 09. తెలంగాణ రాష్ట్రంలోని నూతన బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ.... నూతన బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకి కేటాయించాలని సింగరేణి సంస్థ మనుగడని కాపాడాలని, సత్తుపల్లి 3, ఇల్లందు 3, గతంలో అనుమతినిచ్చిన తాడిచెర్ల గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని, వెంటనే ఉత్పత్తిని ప్రారంభించాలని మణుగూరు పీవీకే 5, ఓ సి ,ఇల్లందు ఓ సి లలో బొగ్గు తీసే పనులను కాంట్రాక్టర్లతో చేపించాలని, యాజమాన్య నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని, సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న కార్మికుల ద్వారానే బొగ్గును తీపించాలని కొత్త గనుల కోసం టెండర్లు వేయాలని ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని,వారు సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, వైవి రావు, మడ్డి ఎల్లయ్య, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్కే బాజీ సైదా, ఆరేల్లిపోశం, జిగురు రవీందర్, ఎంఆర్సి రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వంగా "పూర్వ" విద్యార్థుల సమ్మేళనం విద్యార్థి దశలో క్రమశిక్షణ ఉంటేనే జీవితంలో రాణింపు

ఉపాధ్యాయులు వెంకటరంగయ్య



చొప్పదండి,( జనం రిపోర్టర్ ) : విద్యార్థి దశలో క్రమశిక్షణ ఉన్నట్లయితేనే జీవితంలో రాణించడం తోపాటు స్థిరపడడానికి అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు వెంకటరంగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు గుమ్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000బి 2001 పదవతరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు వెంకటరంగయ్య, సత్యనారాయణ, రాములు, ఆనంద్, రాజరాజేశ్వర్, శ్రీధర్ లను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే క్రమశిక్షణను అలవర్చుకున్నట్లయితే భవిష్యత్తులో రాణించడంతోపాటు ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోహన్, నర్సింగం, మహేష్, రవి, వేణు, బాలకృష్ణ, రాములు, సుధాకర్, కమల, మమత, భార్గవి, లత, శ్రీలత, మధు శ్రీ, స్వాతి, జమున, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం.. అంబటి..



( జనం రిపోర్టర్ ) : ఈనెల 12న చేపట్టిన 'యువత పోరు' ద్వారా రాష్ట్రంలో యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్తఅంబటి మురళీకృష్ణ పిలుపునిచ్చారు.అందుకోసం తలపెట్టిన యువత పోరులో కలిసి వచ్చే అన్ని విద్యార్థిసంఘాలు, యువజన సంఘాలతో వైయస్ఆర్‌సీపీ నేతృత్వంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా కలెక్టరేట్ల ఎదుట విద్యార్థులు, నిరుద్యోగులు, యువతతో కలిసి వైయస్సార్సీపీ శ్రేణులు ప్రదర్శన కార్యక్రమం చేపట్టాలి. అనంతరం కలెక్టర్లకు సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల స్థాయి నేతలు సమన్వయంతో విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో కేంద్ర పార్టీ కార్యాలయం ఇంచార్జ్ ,ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి , గుంటూరు నగర అధ్యక్షురాలు, గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా గారు, తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త వనమా బాల వజ్ర బాబు (డైమండ్ బాబు) , మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి , రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు పానుగంటి చైతన్య, రాష్ట్ర కార్యదర్శులు నిమ్మకాయల రాజ్ నారాయణ, షేక్ మస్తాన్ వలి , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మెట్టు వెంకటప్ప రెడ్డి ,జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## క్లాస్ మేట్స్ తో మండలి చైర్మన్ సందడి.. 40 ఏళ్ల తరువాత కలిసిన పూర్వ" విద్యార్థులు..

మిత్రులను కలవడం సంతోషంగా ఉంది .. మండలి చైర్మన్ మోషేన్ రాజు



భీమవరం,( జనం రిపోర్టర్ ) : :భీమవరం లూథరన్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు 1976 - 1981 సంవత్సరంలో లూథరన్ హైస్కూల్లో చదివిన అలనాటి మిత్రులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులను, ప్రస్తుత ఉపాధ్యాయులను ఘనంగా



సత్కరించారు. తరగతి గదుల్లో కూర్చుని చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు ముగ్గురికి ఆర్థిక సహాయం అందించి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. ఆనాటి స్నేహితుల్లో ఒకరైన శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసి అందర్నీ ఆత్మీయంగా పలకరించి సందడి చేశారు. ఆత్మీయ మిత్రుల సమ్మేళనానికి కృషి చేసిన కొప్పర్తి అప్పారావు, బుడెం శ్రీనివాసరావు, కాటం రమేష్, తటవర్తి విశ్వేశ్వరరావు, అడబాల శివ లను తోటి మిత్రులు అభినందించారు.

## మోటార్ మెకానిక్ అసోసియేషన్ భవనానికి శంకుస్థాపన..



భీమవరం,( జనం రిపోర్టర్ ) : భీమవరం మార్కెట్ యార్డ్ దగ్గర ఆదివారం జరిగిన మోటార్ మెకానిక్ అసోసియేషన్ భవనానికి శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ



కరీంనగర్, ( జనం రిపోర్టర్ ) : కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం ఐపీఎస్ ఆదివారం రోజున భాద్యతలు స్వీకరించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న ఆయన నూతన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా నియమించబడ్డారు. బాధ్యతల స్వీకరణకు కరీంనగర్ కు విచ్చేసిన గౌస్ ఆలం ఐపీఎస్, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా ఉన్న అభిషేక్ మొహంతి ఐపీఎస్ ను పూల మొక్కను అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనరేట్ లోని నేరాలు , శాంతి భద్రతల గురించి తెలుసుకున్నారు. నూతన పోలీసు కమీషనర్ కు సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి.అనంతరం కమిషనరేట్ లోని పోలీస్ అధికారులు నూతన పోలీసు కమీషనర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా నేరాల నియంత్రణ పై ప్రధాన దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతలు కాపాడటం, రోడ్డు భద్రత, ఉల్లంఘనల నివారణ, పట్టణ పోలీసింగ్‌పై దృష్టి సారించడం,పౌర-ఆధారిత పోలీసింగ్ సేవలు , ప్రజా భద్రతా సమస్యలు పరిష్కరించుట కృషి చేస్తామన్నారు. పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామన్నారు. కమిషనరేటులోని పోలీసు అధికారుల మరియు సిబ్బంది సంక్షేమం కొరకు ఎల్లప్పుడూ పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మి నారాయణ, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్ కమిషనరేట్ లోని ఏసీపీ లు , ఇన్స్పెక్టర్లు , ఆర్ ఐ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపాలిటీలో గ్రీవెన్స్ కార్యక్రమం.కమిషనర్ రమేష్ బాబు.



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిలిపివేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో సోమవారం నుండి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సంబంధిత అధికారులు అందరూ పాల్గొనాలని ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బహిరంగ సవాల్ స్వీకరించే దమ్ములేదు, ఆరోపణలు చేయడంలో ఆంతర్యం ఏమిటి..? నాయకుడు కౌశిక హరికి సవాల్ ఉరిమెట్ల రాజలింగం...





రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 09. పూటకో పార్టీ మార్చే బి ఆర్ ఎస్ పార్టీ కౌశిక హరి కె సి ఆర్ ,కె టి ఆర్ మెప్పుకోసం మాట్లాడే నీవు,గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై మాట్లాడే నైతిక హక్కు లేదని ఖండించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్.అంతర్గాం మండలం ఆదివారం అంతర్గామ్ మండల కేంద్రం లో అద్యక్షులు హనుమాన్ రెడ్డి ఆధ్వర్యంలో.. జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ ఎంపిపి ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతు... ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ప్రజలకు తెలియదు అటువంటి మీరు మానాయకుడు శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పై అనవసరమైన ఆరోపణలు చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.గత నెల మీరు చేసిన ఆరోపణలకు జవాబు చెప్పడానికి మేము బహిరంగ చర్చకు సిద్ధం అని ప్రకటించిన మీరు స్పందించకపోగ, పదే పదే రామగుండంలో అవినీతి జరుగుతున్నదని,అభివ్రద్ధిలేదు అనడం అవివేకం అని అన్నారు. మీరు2014 ఎన్నికల తర్వాత ఆత్మరక్షణ కోసం మంత్రి శ్రీధర్ బాబు అండదండతో కాంగ్రెస్ పార్టీలో చేరిన నువ్వు కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టినవో తెలియద..? నిర్వాసితుల ఆర్ ఆర్ ప్యాకేజీ కోసం కోట్లాడిన అని చెప్పుకుంటున్న మీరు నిర్వాసితులను ఏవిధంగా ప్రలోభపెట్టి, ఇబ్బందులు పెట్టి ఆర్థిక నూవ్వులాభపడ్డది నిజం ఇప్పటి నీ ఇంటి చుట్టు తిరుగుతూనే ఉన్నారు. అది కాకుండ, ప్రాజెక్టులో,ఆర్ ఆర్ పనులలో బినామీ పేరుమీద ,మీకుటుఅంబసభ్యుల పేరుమీద కాంట్రాక్టులు పొందినమాట వాస్తవంకాద అని అన్నారు.ఇక పై ప్రజలకోసం నిజాయితీగా పనిచేస్తున్న శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పై ఆరోపణలుచేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు.పూటకో పార్టీ మార్చే...కౌశిక హరి పూదరి సత్యనారాయణ ఎప్పుడు ఏ పార్టీలో తెలియని మీరు నిజాయితీగా అభివ్రద్ధి కోసం పనిచేస్తున్న మా ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్న మిమ్మల్ని ప్రజలు పట్టించుకోరు అన్న విషయం గుర్తించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంద్రు హనుమాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్,మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, రెండు మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్, బీసీ సెల్ అధ్యక్షుడు బరపటి శ్రీనివాస్, మాజీ సర్పంచులు బాధరా వేణి స్వామి, సంకటి సుధాకర్, మాజీ ఎంపీటీసీలు కొక్కెర రమేష్, వైస్ ఎంపీపీ కొదురుపాక పవన్, మస్కం శ్రీనివాస్, ఓల్లపు స్వామి,నాగరాజు బుజ్జిబాబు, ఆంగోతు సూరి నాయక్, శంకర్ నాయక్, జూల లింగయ్య,అప్పల రాజేందర్,ఎం.డి మహారాజ్, మగ్గిడి సాగర్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## మిత, ఆతివాదులకు వ్యతిరేకంగా పోరాడిన రాయల సుభాష్ చంద్రబోస్ అమరచింతలో రాయల తొమ్మిదవ వర్ధంతి సభ



(జనం రిపోర్టర్) :మిత, తివాదులకు వ్యతిరేకంగా ప్రజా పంథా పోరు సల్పిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అని సిపిఐ ఎంఎల్ బాస్ లైన్ నాయకులు కే రాజన్న ప్రసాదు హనుమంతు రాజు పేర్కొన్నారు. రాయల చంద్ర బోస్ 9వ తరగతి సభను తొమ్మిదవ వర్ధంతి సభను ఆదివారం పట్టణంలోని మార్క్స్ భవనంలో మాస్ లైన్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ చిత్రపటానికి నాయకులు పూలమాలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయల చంద్రబోస్ రెండు తెలుగు రాష్ట్రాల విప్లవద్యమ నాయకుడు అని కొనియాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆయన కేంద్ర కమిటీ నాయకుడిగా పని చేశారని అన్నారు. అతి మితవాదులకు వ్యతిరేకంగా ఆయన పోరాడిన తీరును ప్రశంసించారు. ఆయన ఆశలు కొనసాగిస్తామని మాస్ లైన్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు సామేలు ప్రేమరత్నం భక్తి కురుమన్న జిలాని మస్తామని సింగర్ సత్యనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



### పేద ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం...

# అంబేద్కర్ కృషి ఫలితంగానే

## బడుగు,బలహీనవర్గాలకు రక్షణ....

## ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్....



రామగుండం( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 09. బడుగుబలహీన వర్గాలకు ఇచ్చిన హామీలలో ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా అమలు చేయలేక విఫలం చెందాయని ఐఎఫ్టియు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోదావరిఖని పట్టణంలోని పూలే



అంబేద్కర్ విగ్రహాలకు, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు తో కలిసి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగానే దేశంలో ఈనాడు బలహీన వర్గాలకు రక్షణ కలుగుతుందన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలను సేవలను అభినందించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్, సీఈవో తీట్ల రమేష్ బాబు డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,,జాతీయ కార్యదర్శి కొంకటి,లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, తెలంగాణ మాది హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుట్ల సమ్మయ్య గోదావరి కళా సంఘాల సమైక్య సలహాదారులు కాశిపాక రాజమౌళి, పాత్రికేయులు నమూన్ల శ్రీనివాస్, జంబుద్వీప,జన జాగృతి జిల్లా మార్గదర్శి అనిల్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, కలువల రాజేశం, పెరిక రవి, ఎండి నవాబ్, గాలి పల్లి రాజేష్ ఇందారపు రవి, నల్లాల శ్రీనివాస్, పుల్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయానిధి

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యేధూళిపాళ్ళ.



పొన్నూరు( జనం రిపోర్టర్ ) : అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ,సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామానికి చెందిన షేక్ జానావలి కి రూ.46084.చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామానికి చెందిన పఠాన్ షాహీద కి రూ.40000.చేబ్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన మల్లవరపు సౌరీలు కి రూ.37,205. చేబ్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన కారుమూరి మరియమ్మ కి రూ.22074.చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామానికి చెందిన షేక్ మెహరున్ కి రూ. 89775.చేబ్రోలు మండలం మంచాల గ్రామానికి చెందిన నిమ్మ శిరీష కి రూ.50,000.పెదకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన వూయ్యూరు చలపతి రావు కి రూ.1,62,000.పెదకాకాని మండలం అనుమర్లపూడి గ్రామానికి చెందిన అద్దంకి గోపి కి రూ.56,778.పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన లంకిరెడ్డి రఘునాథ రెడ్డి కి రూ.41,122, షేక్ షాదీఖా గారికి 23,603/- చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకాకాని మండల పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి కృష్ణ, చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షులు మైల వెంకట రామరాజు ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్.

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ (జనం రిపోర్టర్) :వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్‌ని, ఇక్కడ పనిచేయడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ పై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ఝా తో పాటు, సిఐడి ఎస్పీగా బదిలీ అయిన ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఆదివారం ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, బదిలీపై వెళుతున్న అంబర్ కిషోర్ ఝా తో పాటు డిసిపి రవీందర్‌లను పుష్పాగుచ్చాలు అందజేసి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భం పోలీస్ కమిషనర్



అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో ఆరు సంవత్సరాల అనుబంధం వుందని, ఒఎస్డీగాను, ఎస్పీగా ఇక్కడే పనిచేయడంతో పోలీస్ కమిషనర్‌గా కుడా వరంగల్‌లో పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని, నేరస్థులను పట్టుకోవడం వరంగల్ పోలీసులు దిట్టయని, ఎలాంటి పని అయిన దానిని విజయవంతంగా పూర్తి చేయడంలో వరంగల్ పోలీసుల ప్రత్యేకతని, రాణిరుద్రమ దేవి పాలించిన ఈ నెలపై పనిచేసినందుకు నేను గర్వపడుతున్నాని పోలీస్ కమిషనర్ తెలిపారు. డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఈస్ట్‌జోన్ డిసిపిగా పనిచేయడం సంతృప్తి కలిగించిందని, ఇక్కడి అధికారులు, సిబ్బంది సమన్వయంతో చెయడం ఇక్కడి పోలీసుల ప్రత్యేకతని డిసిపి తెలిపారు.బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ కమిషనర్ అంబర్ కిషోర్‌ను సుందరంగా పూలతో అలంకరించిన పోలీస్ వాహనాన్ని డిసిపి స్థాయి నుండి కానిస్టేబుల్ వరకు త్రాడుతో వాహనాన్ని లాగుతూ గౌరవంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, ఏఎస్పీ చైతన్య, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు, ఏసిపిలు,ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ మరియు పరిపాలన విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులే అమ్మానాన్నలయ్యారు..అంగరంగ వైభవంగా అనాథ యువతి వివాహం

### పెళ్లి జరిపించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ..



కరీంనగర్, జనం రిపోర్టర్:బాజా భజంత్రీలు.. మేలా తాళాలు ఒకవైపు.. పెద్ద ఎత్తున అతిథులు.. వేద పండితుల మంత్రోచ్ఛారణాలు మరోవైపు.. కోలాహలం. సందడే సందడి.. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సాయం అందించిన సందర్భం అది. అదొక వైభవోపేతంగా జరిగిన ఘట్టం.. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వివాహ వేడుక.. ఈ వేడుకకు కరీంనగర్ లోని కళాభారతి ఆడిటోరియం వేదిక అయింది. ఈ పెండ్లికి పెద్దలుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పెద్దలుగా వ్యవహరించారు. ఈ వివాహ వేడుకకు ఒక ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సధనంలో పెరిగిన ఓ అనాథ యువతికి ఆదివారం కరీంనగర్ కళాభారతిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. ఆ యువతికి తల్లిదండ్రులు లేరు. అనాథ అయినా ఎలాంటి లోటు రాకుండా అధికారులే అమ్మానాన్న అయ్యారు. తల్లిదండ్రుల బాధ్యతలు నిర్వర్తించారు జిల్లా కలెక్టర్. ఆమెకు కలెక్టర్, ఎమ్మెల్యే సత్యనారాయణ,



అధికారులందరూ పెద్దదిక్కుగా నిలిచారు. ఏ యువతికి కూడా జరగని విధంగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపించి కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేము తోడుగా నిలుస్తామనే భరోసాను కల్పించారు. అనాథలు ఎవరు కూడా ఎవరూ లేరనే బాధ పెట్టుకోవద్దని నిరూపించారు.వివరాల్లోకి వెళితే తల్లిదండ్రులు లేకపోవడంతో 2017లో పూజ (మౌనిక)ను కరీంనగర్ బాలసదనంలో చేర్పించారు. అక్కడ అధికారులు ఆమెకు చదువు చెప్పించడంతోపాటు ఆలనాపాలన చూశారు. ఇంటర్ తర్వాత ఎంపీహెచ్ డబ్ల్యూ కోర్సు చేసి ఇంటర్న్‌షిప్ చేస్తుండగా పెద్దపెల్లి జిల్లా మంథనికి చెందిన సాయి తేజతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ విషయం యువతి అధికారులకు చెప్పడంతో .. యువకుడితో మాట్లాడగా పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. కుటుంబసభ్యులు అంగీకరించడంతో మహిళ, శిశు సంక్షేమశాఖ అధికారులు పెళ్లి నిశ్చయించారు.

**అధికారులే పెళ్లి పెద్దలుగా మారి అన్ని పనులు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ పెళ్లికి వచ్చే అతిథులకు భోజనం ఏర్పాటు చేసి పెద్ద మనసు చాటుకున్నారు.**

కలెక్టర్ పమేలా సత్పతి దంపతులను ఆశీర్వదించి.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తాను స్వయంగా రాసిన లెటర్ ను వధూవరులకు అందించారు. అదేవిధంగా మౌనిక వివాహానికి జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, జిల్లా యంత్రాంగం, మహిళా సంక్షేమ శాఖ అధికారులు, ఎన్జీవో నాయకులు వివిధ శాఖల అధికారులు అందరూ సహాయం అందించారు. అందరూ కలిసి మౌనిక వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేమున్నామనే భరోసా కల్పించారు అధికారులు.

**మౌనికకు వివాహం చేయడం చాలా ఆనందంగా ఉంది.. ఎల్లవేళలా అండగా ఉంటాం.. ౼జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

అనాథ యువతి మౌనికకు జిల్లా యంత్రాంగం తరపున తన ఆధ్వర్యంలో వివాహం జరిపించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మౌనికకు ముగ్గురు చెల్లెలు ఉన్నారని, వాళ్లకు అమ్మ నాన్న లేరని కలెక్టర్ తెలిపారు. మౌనిక నర్సింగ్ వరకు చదివి ప్రయోజకురాలుగా మారిందని, ఆమెను మరింత ఉన్నత చదువులు చదివించాలని సాయి తేజ, వారి కుటుంబ సభ్యులకు రిక్వెస్ట్ చేశామని తెలిపారు. మౌనిక చెల్లెలు కూడా బాగా చదివించాలని కోరామని పేర్కొన్నారు. వారు కూడా తమ రిక్వెస్ట్ కు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మౌనిక చెల్లెలను బాగా చదివించాలని మౌనికకు సాయి తేజకు చెప్పామని పేర్కొన్నారు. వివాహ వేడుకకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సైతం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున అధికారులు టిఎన్జీవోలు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సాయం అందించారని పేర్కొన్నారు. అనాథలు ఎవరూ బాధపడవద్దని వారికి అండగా ప్రభుత్వం ఉంటుందని, ఆపదలో ఉన్న మనిషికి మనిషిగా ప్రేమతో సహాయం చేయడం గొప్పతనం అన్నారు. మౌనిక కుటుంబానికి సైతం నిరంతరం ఉండగా ఉంటామని, అనాథలకు దారి చూపిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు.

**అనాథలకు పెద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

అనాతలకు పెద్దన్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, అనాథలు ఎవరు లేరని బెంగ పెట్టుకోవద్దని, ప్రభుత్వం నిరంతరం తోడుగా ఉంటుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక అనాథ యువతికి వివాహం ప్రభుత్వా నిధులు, దాతల సహాకారంతో జరిపించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనాధలకు అండగా నిలుస్తాననే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. అనాథలు ఎవరు ఎలాంటి బెంగ పెట్టుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. నిన్ననే మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి మహిళల సంక్షేమానికి అనేక ప్రణాళికలు పాలసీల రూపొందించాలని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

**ఏ ఆడపిల్లకు జరగని విధంగా ఘనంగా మౌనిక వివాహం.. సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు.. జిల్లా సంక్షేమ అధికారి సబిత..**

ఏ ఆడపిల్లకు జరగని విధంగా మౌనిక వివాహం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి సబిత పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దగ్గరుండి తల్లితండ్రుల బాధ్యతను నెరవేర్చరని తెలిపారు. వివాహ వేడుకకు జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, టీఎన్జీవో ప్రతినిధులు, గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, డాక్టర్లు వివిధ శాఖల అధికారులు, అనేకమంది ఆర్థిక సాయం అందించారని పేర్కొన్నారు. అందరికీ జరిపించినట్లు సంప్రదాయపద్ధంగా హల్దీ ఫంక్షన్, మెహందీ ఫంక్షన్, కళ్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. మౌనికకు తల్లిదండ్రులు అందించిన విధంగానే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందరం కలిసి వస్తువులు అందించామని చెప్పారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కళ్యాణానికి వచ్చిన అతిథులకు భోజన ఏర్పాట్లు చేశారని తెలిపారు. తమ శాఖ ఆధ్వర్యంలో మౌనిక వివాహం జరిపించడం ఆనందంగా ఉందని జిల్లా సంక్షేమ అధికారి సబిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డీసీపీఓ పర్వీన్,స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు శోభారాణి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, సిడిపివోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ రక్షణ మనందరి బాధ్యత....

# మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి....

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఐక్యతతో పోరాడి హక్కులను సాధించుకోవాలి...

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం: మార్చి 9. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆల్



ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయులకు జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు ముడిమడుగుల సురేష్, సానపురి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ, ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు దుమ్ముడు శేఖర్ రెండవ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం, 23వ. డివిజన్ అధ్యక్షులు రాసపల్లి రమేష్, రాసపల్లి సాయి, రేవల్లి లక్ష్మణ్, ఎర్రల కుమారస్వామి, తగురం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### దుండగులపై

## కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు...

### చొప్పదండి మాల మహానాడు

### మండల అధ్యక్షుడు చంద్రయ్య కునమల్ల



చొప్పదండి,(జనం రిపోర్టర్) : ఆగడాలకు పాల్పడుతున్న దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మాల మహానాడు,బీఎస్పీ ఆధ్వర్యంలో చొప్పదండి పోలీస్ స్టేషన్ లో ఎస్సై గొల్లపల్లి అనూష కు ఫిర్యాదు చేయడం జరిగింది.గురువారం రాత్రిజగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలం నాగునూర్ గ్రామంలో దుండగులు ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం పైన చెప్పుల దండ వేసి అవమానపరచడం చాలా దారుణమని, వారి పై కఠిన చర్యలు తీసుకోవాలనీ చొప్పదండి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు యావత్ భారతదేశంకు దిగ్భ్రాంతి చెందే అంశం. నిందితుల ఎంతటి వారైనా వెనక ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి వారి పైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని ఎస్సై ని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాల మహానాడు మండల అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య,బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి పిట్ట మనోహర్,పిట్టల ఉదయ్ ,పిట్ట నవీన్,కాటం శంకర్,కుక్కల రామయ్య,కాయిత లచయ్య, పిట్ట నర్సయ్య,తమ్మడి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### పేద ప్రజలను

## బలహీన వర్గాలను రక్షించిన గ్రంథం రాజ్యాంగం....

## కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 09. పేద ప్రజలకు బలహీన వర్గాలకు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగమే రక్షణ కవచమని, కాంగ్రెస్ పార్టీ నాలుగవ డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్ అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎన్ టి పి సి అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడారు. ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్లకు బైబిల్, హిందువులకు భగవద్గీత ఏ విధంగా అయితే ఉంటుందో బడుగు బలహీన వర్గాలు అణగారిన వర్గాలకు బాబాసాహెబ్ రాసిన భారత రాజ్యాంగమే భగవద్గీత అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే పేరిట జ్ఞానమాల కార్యక్రమపేరిట గొప్ప కార్యక్రమాన్ని చేపడుతున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం నాయకులను అభినందించారు. పూలే అంబేద్కర్ ఆశలను కొనసాగించాలన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఎన్టిపిసి జ్యోతి నగర్ అధ్యక్షులు దొమ్మటి శేఖర్ అధ్యక్షతన జరిగిన, కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో- కన్వీనర్ పెగడపల్లి నారాయణ, సమత



సైనికదాల రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, రెండవ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం 23వ. డివిజన్ అధ్యక్షులు రాష్ట్ర పెల్లి రమేష్, రాచపల్లి సాయి, రేవల్లి లక్ష్మణ్, ఎర్రల కుమారస్వామి, తగులం రాజేందర్, శానాపూర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ఆదివారం -9 -మార్చి-2025

# చిలకల ఆశయ్య వెంకటమ్మ వారి కుటుంబ పుట్టు పంచల పండగ..!!

### చిలకల...సునంద రవీందర్ వారి పుత్రులు రచన శ్రీ, దేవాన్ష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :చేవెళ్ల (జనం రిపోర్టర్) : చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో చిలకల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దోతి శారీ ఫంక్షన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చిలకల వారి కుటుంబ సభ్యులు. క్రీస్తు శేషులు అయినటువంటి వెంకటమ్మ ఆశయ వారి కుటుంబ సభ్యులు, ఐదు మంది కూతురులు ఇద్దరు అబ్బాయిలు అనూజ మల్లయ్య, రంగమ్మ శివయ్య, సంజమ్మ పర్మయ్య, రజిని పెంటేష్, వాణి దశరథ్, పద్మ శ్రీకాంత్, సునంద రవి, వాసవి సురేందర్ వారి కుటుంబ ఆత్మీయుల సమ్మేళనంగా ఈ ధోతి శారీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి చిన్నారులను వచ్చినటువంటి ఆత్మ బంధువులు అందరూ పూలమాలతో సత్కరించి వారిని ఆశీర్వదించారు ఆ చిన్నారులు ఇద్దరు జీవిత కాలంలో ఇలాంటి కార్యక్రమంలో పాల్గొని ఆత్మ బంధువుల అందరి మధ్య ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించుకొని వారి ప్రజలు ఒక ఆశీర్వాదాలు తీసుకోవాలని అన్నారు.వారి ఆత్మీయ బంధువులు కుటుంబ సభ్యులు తోటి మిత్రులకు స్నేహితులకు అందరినీ ఆహ్వానిస్తూ ధోతి శారీ కార్యక్రమాన్ని నిర్వహించారు చిలకల వారి కుటుంబ ఆత్మీయుల సమ్మేళనానికి వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఆత్మీయ బంధువులు నాగర్ గూడ గోపాల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు,చేవెళ్ల శంకరయ్య జ్యోతి, కొత్తపల్లి నర్సింలు, చెందిప్ప మల్లేశం, మాల ప్రభాకర్, ముకుంద, దేవేందర్, రవీందర్, శంకరయ్య, సురేష్, నరేందర్, కృష్ణ, రవీందర్, దశరథ్, ముత్యాలు, సురేష్, రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని చిలకల వారి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.



# అంకిత భావానికి భవిష్యత్తులో మంచి గుర్తింపు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు




గుంటూరు(జనం రిపోర్టర్)తెలుగుదేశం పార్టీ బలోపేతంకు మహిళ లోకం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న మహమ్మద్ లక్ష్మి రహమతునిస కు త్వరలో మంచి ప్రాధాన్యం కల్పిస్తామని మాజీ మంత్రి చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహిళా విభాగంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మహమ్మద్ లక్ష్మి రహమతునిస ను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని, తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన అన్ని కార్యక్రమాలలో మహమ్మద్ లక్ష్మి రహమతునిస చురుగ్గా పాల్గొంటూ కార్యక్రమాలను విజయవంతం చేయటం అభినందనీయమన్నారు. ప్రజా సంక్షేమం కోసం, ప్రజా పాలన అందిస్తున్న ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను మహిళలకు చేరువ చేయటంలో మహమ్మద్ లక్ష్మి రహమతునిస విశేషంగా కృషి చేస్తున్నారని ఆయన కొరియాడారు. అనంతరం సన్మాన గ్రహీత తెలుగుదేశం పార్టీ నాయకురాలు మహమ్మద్ లక్ష్మి రహమతునిస మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆది నుంచి మహిళలకు సముచిత గౌరవాన్ని అందిస్తుందని, రాజ్యాధికారంలో కూడా మహిళలను భాగస్వామ్యం చేయాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, మంత్రిత్వ శాఖలో కూడా కీలకమైన శాఖలను మహిళలకు కేటాయించి , వారు సమర్థవంతంగా పని చేసే విధంగా స్వేచ్ఛ కల్పిస్తున్నారని ఆమె తెలిపారు. యువ నాయకులు, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థిని, విద్యార్థుల పురోభివృద్ధికి విద్యా శాఖలో సమూల మార్పులు తెస్తూ బాలికల విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. చదువుకున్న ప్రతి మహిళకు ఉపాధి కల్పనకు మంత్రి నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారన్నారు. అలాగే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మహిళలకు వెన్నుదన్నుగా నిలబడుతూ పార్టీలో కష్టపడిన మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించే విధంగా కృషి చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి గాంధీ క్లబ్ ఇంటర్నేషనల్ అంకిరెడ్డి రమేష్ నాయుడు అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని వరకోటి నాగేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అనుమతితోనే మట్టిని తరలిస్తున్నాం.. కౌశిక హరి ఆరోపణలను నిరూపించుకోవాలి... - ఆడెపు వెంకటేశం....




రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం: మార్చి 09.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో అంతర్గాం మండలం మురుమూరు గ్రామ చెరువు కూడిక మట్టితీత కాంట్రాక్టర్(ఎఎస్ఆర్,ఎస్హెచ్ఆర్) ఆదేపు వెంకటేశం మాట్లాడుతూ, గత సంవత్సరం మురుమూరు గ్రామ చెరువు నుండి 60 వేల మెట్రిక్ టన్నుల మట్టి తీసుకునేందుకు సంబంధిత అధికారులు ప్రభుత్వం నుండి అనుమతి తీసుకున్నామని, వర్షాభావ పరిస్థితుల దృశ్య చెరువు నుండి మట్టి తీసి లీజు స్థలంలో నిల్వ చేసుకుని, అక్కడి నుండి తమ ఇటుక బట్టీలకు తరలించుకుంటున్నామని పేర్కొన్నారు. కాగా కొందరు దీనిపై అసత్యాలు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఫిర్యాదు చేయగా, మట్టిని అధికంగా తీశారని తమకు నోటీసులు ఇప్పించారని దానికి ప్రభుత్వానికి వివరణ ఇచ్చామని, అలాగే మరొక 20 వేల మెట్రిక్ టన్నుల మట్టి తీసుకునేందుకు అధికారుల అనుమతి పొంది చట్ట పరిధిలో ప్రభుత్వ అనుమతితో మట్టిని తరలించుకుంటున్నామని తెలిపారు. గత రెండు రోజుల క్రితం మా యొక్క లీజు స్థలంలో పోసుకున్న మట్టి వద్దకు నాయకులు కౌశిక హరి వచ్చి అక్రమంగా మట్టిని తరలిస్తున్నామని, అసత్య ఆరోపణలు చేస్తూ మా సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేశాడని ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం వారికి తగదని అన్నారు. మేము ప్రభుత్వ అనుమతితో మాత్రమే మట్టని తరలిస్తున్నామని కౌశిక హరి ఆరోపణలు నిరూపించుకునేందుకు తడి బట్టలతో దేవాలయంలోకి వచ్చి సాక్షాధారాలు బయట పెట్టాలని, లేనియెడల తమతో లోపాయి కారి ఒప్పందం చేసుకోవాలని మీరు చేసే బెదిరింపులు మానుకోవాలని, రాజకీయం చేయాలనే కుట్రలు తగదని, భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, చట్ట పరిధిలో ఫిర్యాదు చేయడానికి వెనుకాడమని ఆదేపు వెంకటేశం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి జాఫర్, శ్యామ్, తోట శ్రీనివాస్, కొండ సుధాకర్, నల్లగొండ కుమార్, చిట్టవేన మోహన్, గడ్డం శ్రీకాంత్, అర్కుటి సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన ఎస్సైరాజా కుళ్లాయప్ప



గుడిబండ (జనం రిపోర్టర్) :మండలంలోని, మోపురుగుండు గ్రామం నందు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు , సమాజం లో జరుగుతున్న బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ వాహన కొత్త చట్టాలు, ఫోక్సో కేసులపై అవగాహనా కల్పిస్తూ ఈ సందర్భంగా ఎస్సై రాజా కుళ్లాయప్ప మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలు మట్కా జూదం, పేకాట, కర్ణాటక లిక్కర్ అటువంటిపై సమాచారం తెలియజేయాలి గ్రామాలలో అందరు శాంతియుతంగా జీవించాలని తెలిపారు ఈ క్రమంలో ఎస్సై ఎం రాజుకులయప్ప ఏ ఎస్ ఐ చంద్రశేఖర్,పి సి పాతన్న,వెంకటేష్ పాల్గొన్నారు

# నాటి శిష్యుడిని నేటి శిష్యురాళ్ళతో సన్మానించిన ఎం జె పి ప్రిన్సిపాల్ ప్రసాద్



గుడిబండ(జనం రిపోర్టర్) : మండల కేంద్రంలో మహాత్మ జ్యోతి బా పూలే బాలికల గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రసాద్ శిష్యుడు అయిన ఎస్సై రాజకుల్లాయప్పను ప్రిన్సిపాల్ ప్రసాద్ ప్రస్తుత శిష్యురాలు అయిన లక్ష్మి తులసి, గౌతమీ, జయశ్రీల చేత ఎస్సై రాజకుల్లాయప్పని శాలువా పూలమాలతో సన్మానించారు ఎస్సై రాజ కుళ్ళయప్ప,ఏఎస్ఐ రమణ ఇద్దరు పోలీసు సిబ్బంది మహిళలు సంరక్షణ అనే అంశము మీద వక్తృత్వ పోటీలు నిర్వహించారు జూనియర్ ఇంటర్ బైపిసి చదవుతున్న లక్ష్మి తులసి మొదటి బహుమతి, సీనియర్ ఇంటర్ ఎంపీసీ నుండి గౌతమీ రెండో బహుమతి, సీనియర్ ఇంటర్ సి ఈ సి నుండి జయశ్రీ మూడో బహుమతి సాధించారు ఎస్సై రాజుకుళయప్ప స్వయంగా ఎం జె పి కళాశాలక విచ్చేసి తన గురువుని సమక్షంలో విద్యార్థులకు బహుమతులను అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సై రాజకుల్లయప్ప తన బాల్యము నుండి ఎలా చదివింది,ఇలా గురుకుల పాఠశాల లేపాక్షి లో సీట్ వచ్చింది,ఆ టైం లో ప్రసాద గణితము చెప్పేవారని,గురువుల ప్రోత్సాహం తోనే నేను ఎస్సై అయ్యానని,ఎలాంటి శిక్షణ తీసుకోకుండానే ఇంట్లో కూర్చొని రోజుకు 15 గం లు చదివి ఎస్సై పదవిని సాదించానని, నేను ఇప్పటికీ ఇంటికి పోతే తన తండ్రికి పాదసేవ చేస్తానని, తల్లి తండ్రుల,గురువుల ఋణం తీర్చు తరుణం అమ్మాయిలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తల్లి తండ్రులు,గురువులు చెప్పినవిదంగా పొడుచుకొని జీవితాన్ని, భవిష్యత్తును తీర్చు కోవాలని , భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో చేరుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించాడు ఎస్సై రాజుకుళయప్ప మాటలను విన్న విద్యార్థులు అందరూ కూడా మేము కూడా మీ మాదిరి సొంతంగా కష్టపడి చదివి డాక్టర్లు,ఇంజనీర్లు,టీచర్లు, ఐఏఎస్,ఐపీఎస్,బాగా చదివి మా తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొస్తాం గురువుకు మించిన శిశువులని అని నిరూపిస్తామని చెప్పారు



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా పాలు సేవ కార్యక్రమాలు చేస్తున్న మహిళలను సన్మానించిన ఫైట్ ఫర్ సొసైటీ నిర్వహకులు....




రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:మార్చ్ 09. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలకు గుర్తుగా, వారిని గౌరవించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఇందులో భాగంగా రామగుండం తబితా ఆశ్రమంలో పలు రంగాలలో సేవలందిస్తున్న మహిళలకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో రాత్రి జిల్లా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి సన్మానించడం జరిగింది. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం అనేది, ఒక వేడుక కంటే ఎక్కువ ఇది ప్రతి మహిళలో దాగి ఉన్న శక్తిసామర్థ్యాల జ్ఞాపకం అని అన్నారు. మన దేశంలో మహిళా వ్యవస్థాపకులు కేవలం వ్యాపారాలను మాత్రమే కాకుండా, భవిష్యత్తుకూడ రూపొందిస్తున్నారు. నేడు కొత్త వ్యాపార రంగంలో కానీ ఇతర రంగాలలో కాని అడుగుపెడుతున్న తరుణంలో ప్రతి దాంట్లో ప్రస్తుతం నలుగురు వ్యక్తులలో ఒకరు స్త్రీ ఉండడం గమనార్హం, గర్వించదగ్గ విషయం. ఇది కేవలం గణాంకాల కోసంచెప్పుకునే సంఖ్య కాదని, వారు సొంతంగా నిలపడుతున్నారనె దానికి నిదర్శనం అన్నారు.మహళలు పురోగతి సాధించాలంటే ఒంటరి ప్రయత్నం కాకుండా, సమిష్టిగా కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ఇది వ్యవస్థాగత అడ్డంకులను ఛేదించడానికి, ఆర్థిక, వృత్తిపరమైన అభివృద్ధికి, స్త్రీ సామర్థ్యాన్ని గుర్తించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.నిజమైన సాధికారత పని ప్రదేశానికంటే ఉత్తమంగా ఉంటుందని, మహిళలను నాయకులుగా, ఆవిష్కర్తలుగా, సమాజంలో మార్పు తీసుకొచ్చేవారిగా అభివృద్ధి చెందలన్నారు. దీనికోసం మహిళా దినోత్సవం నుంచే పాటు పడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, దార శుశిల, రామ, స్వప్న, అబ్బోజు శ్రీదేవి, అన్నపూర్ణ, కంది సుజాత, శిరీష, సునీత, విమల తస్లీ, అనంతమ్మ, కవిత, రజిత, శ్రీదేవి, తో పాటు వై. లెనిన్, గంగరపు ప్రసాద్, మానస్ కుమార్, ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# యాదవులకు ఎమ్మెల్సీ సీటు ఇవ్వడం గొప్ప వరం



సింగనమల(జనం రిపోర్టర్) : తెలుగుదేశం పార్టీ లో యాదవ కులస్తులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో బీద రవిచంద్ర యాదవ్ ,కి ఎమ్మెల్సీ సీటు ఇవ్వడం గొప్ప వరమని శింగనమల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు బుసగాని నరేంద్ర కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ,కి ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ,కి యాదవ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# జనసేన పార్టీ సంబరానికి సిద్ధం కండి: దేశంశెట్టి సూర్య.





పొన్నూరు (జనం రిపోర్టర్) :జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని వివర్స్ కాలనీ వద్ద జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ దేశం శెట్టి సూర్య ఆ పార్టీ శ్రేణులతో కలిసి పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయోత్సవ వేడుకగా నిర్వహించుకుందాం అని పిలువునిచ్చారు. ఓటమిని తట్టుకొని నిలబడి మనకు విజయం అందించిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ ఎటువంటి స్వార్థం లేకుండా కేవలం ప్రజలు పక్షాన పోరాడేందుకు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారు. ఈనెల మార్చి 14న పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రడ గ్రామంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భవ ఉత్సవ వేడుకను అంబరాన్ని అంటే విధంగా పార్టీ అధిష్టానం ఏర్పాటు చేయడం జరుగుతుంది .కావున లక్షలాదిగా జనసేన పార్టీ సంబర వేడుకలక వచ్చి సభను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల గోపి, నాగం మహేష్, జనసేన సీనియర్ నాయకులు, జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు చేపట్టినజి వెంకటట్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మోమిన్ పెట్ (జనం రిపోర్టర్) : మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్లో నూతనంగా సిఐ గా బాధ్యతలు స్వీకరించిన జి వెంకటేశం ఆయన మాట్లాడుతూ మోమిన్ పేట్ సర్కిల్లో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలకువచ్చిన సమస్యను వెంటనే తేచే బాధ్యతలు తీసుకుంటానని ఆయన అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే 100 నంబర్కు సమాచారం అందించాలని ఆయన అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికున్న సమస్యలను తీర్చి దిద్దుతామని ఆయన అన్నారు.గతంలో పనిచేసిన సీఐ నవీన్ కుమార్ బదిలీపై డిసిఆర్బి వికారాబాద్ వెళ్ళినారు.

కొమరోలు ఎస్సీ ఎస్టీ కాలనీ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు శంకుస్థాపనలి::

రేపల్లె. (జనం రిపోర్టర్) :బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం, కొమరవోలు ఎస్సీ ఎస్టీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు ఆదివారం సాయంత్రం శంకుస్థాపన కార్యక్రమం జరిగినదిలి. ఈ కార్యక్రమానికి మాలమహా సభ జాతియ అధ్యక్షులు మల్లెల వెంకటరావు, జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ కొర్లపాటి ప్రభాకర్ రావు మాల మహానాడు రేపల్లె నియోజకవర్గం కన్వీనర్ చల్లపల్లి కోటేశ్వరరావు ఆ ముదాల పల్లి సర్పంచ్ నర్రావెంకమ్మ కృష్ణ టిడిపి నాయకులు పందరబోయిన శ్రీనివాసరావు విగ్రహ శంకుస్థాపన కార్యవర్గ సభ్యులు కట్టుపల్లి ప్రభాకర్ రావు గుమ్మడి వరుణ్ దేవరకొండ గోపి మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో విజయవంతం చేశారులి...

# దేశ రక్షణకు సమతా సైనికులు కంకణ బద్దులు కావాలి ఎస్.ఎస్.డి అధ్యక్షుడు కాయితి శంకర్



కోరుట్ల, (జనం రిపోర్టర్) :దేశ రక్షణకు సమతా సైనికులు సిద్ధంగా ఉండాలని సమతా సైనిక్ ధళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని రారాజు ఫంక్షన్ హాలు లో రెండు రోజులు జరిగే సమతా సైనిక దళ్ శిక్షణ తరగతుల ముగింపు ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని కులాల వారిగా మతాలు వారిగా విడదీసి విచ్ఛిన్నం చేయడానికి కొన్ని సంఘ విద్రోహ చూస్తున్నాయని వారి పన్నాగాలు తిప్పికొట్టాలని సైనికులకు పిలుపునిచ్చారు సమాజంలో యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలా కాకుండా యువకులకు శారీరక మానసిక సైద్ధాంతిక దేహదారుఢ్య శిక్షణను ఇచ్చి దేశ భక్తులను తయారు చేయడానికి సమతా సైనిక్ ధళ్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగ రక్షణకు మహనీయుల ఆశయాల సాధనకు ఈ శిక్షణ తరగతులు దోహదపడుతాయని ఈ శిక్షణను యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ తర్వాత సమాజహితం కొరకు ప్రతి సైనికుడు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఎస్ ఎస్ డి రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గడపాలె, సంజయ్ భోధీ, నారాయణ వాగ్మారే, కైలాస జ్యోతి , సంతోష్ పూలే నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దొనకంటి లింగన్న మాల, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు దాస్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి నాయకులు సల్మాన్ కమిటీ సభ్యులు శోభన్, శంకర్, దేవయ్య, నరేష్, గంగారెడ్డి, సైనికులు తదితరులు పాల్గొన్నారు

# కొమరోలు ఎస్సీ ఎస్టీ కాలనీ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు శంకుస్థాపనలి::



రేపల్లె. (జనం రిపోర్టర్) :బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం, కొమరవోలు ఎస్సీ ఎస్టీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు ఆదివారం సాయంత్రం శంకుస్థాపన కార్యక్రమం జరిగినదిలి. ఈ కార్యక్రమానికి మాలమహా సభ జాతియ అధ్యక్షులు మల్లెల వెంకటరావు, జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ కొర్లపాటి ప్రభాకర్ రావు మాల మహానాడు రేపల్లె నియోజకవర్గం కన్వీనర్ చల్లపల్లి కోటేశ్వరరావు ఆ ముదాల పల్లి సర్పంచ్ నర్రావెంకమ్మ కృష్ణ టిడిపి నాయకులు పందరబోయిన శ్రీనివాసరావు విగ్రహ శంకుస్థాపన కార్యవర్గ సభ్యులు కట్టుపల్లి ప్రభాకర్ రావు గుమ్మడి వరుణ్ దేవరకొండ గోపి మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో విజయవంతం చేశారులి...

# గిరిజన బాలికల వసతి గృహానికి శంకుస్థాపన చేసిన ఏమ్మెల్యే దొంతి బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే దొంతి



వరంగల్ (జనం రిపోర్టర్) :నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహా ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ గిరిజన బాలికల వసతి కోసం 1.57 కోటి యాభై ఏడు లక్షల రూపాయలతో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకోవడానికి అన్ని సౌకర్యాలతో కూడిన అదునాతన భవనం నిర్మించబోతున్నామని విద్యార్థినుల చదువు కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందించి వారి విద్యాభివృద్ధికి తొడ్పడతానన్నారు బాలికలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు పాఠశాల వంటశాల, భోజనశాల,పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు కోతుల బెడద లేకుండా ఉండటానికి హాస్టల్లో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గ్రామం ఎల్లాపూర్ లో వృద్ధుడిపై కుక్కల దాడి పట్టించుకోని మున్సిపల్ అధికారులు.



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : వరంగల్ నగర పరిధిలోని65 డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో వృద్ధుడిపై కుక్కల దాడి తీవ్రంగా గాయాలువి వరాల్లోకి వెళితే సాయంత్రం సుమారు ఐదు గంటల 30 నిమిషాల ప్రాంతంలో రైల్వే స్టేషన్ వైపు వెళ్తున్న తిక్క ఉప్పలయ్య 70 సంవత్సరాలు దారి గుంట వెళుతుంటే అదే వీధిలోని వీధి కుక్కలు అతనిపై దాడి చేయగా వృద్ధుడి మోకాలు పైన గాయపరచగా పక్కనున్నటువంటి వారు రోడ్డుపై పడి ఉన్న ఉప్పలయ్యను చూసి 108 ఫోన్ చేయగా వెంటనే అంబులెన్స్ తొ వచ్చిన సిబ్బంది ప్రధమ చికిత్స అందించిన. పి.శివకుమార్ డ్రైవర్ ఎ.ప్రకాష్.ఎంజీఎం కు తరలించారు మరో అయిదు నిమిషాల్లో మరో వ్యక్తి స్టేషన్ రోడ్డు కు వెళుతుండగా అతనిని కూడా కుక్కలు అరుస్తూ అతని మొఖం పైన దాడికి ప్రయత్నించగా రాయితో కొట్టగానే వదిలి వెళ్ళి పోయినాయి ఇంత జరిగినా పట్టించుకున్న నాధుడే లేడు పలుమార్లు మున్సిపల్ అధికారులకు చెప్పిన ఫలితం లేకపోయింది ఇకనైనా మున్సిపల్ అధికారులు ఈ విషయంపై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు



